జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
Dr.బి ఆర్ అంబేడ్కర్ జయంతి
ప్రత్యేక సంచికలో
(14-04-2022)
కేవలం రూ.1000/-లకే B/W
శుభాకాంక్షలు తెలపండి

వివరాలకు 8886022523 సంప్రదించండి

సంపుటి 5 సంచిక 170 | హైదరాబాద్, ఏప్రిల్ 12 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# దమ్ముంటే నన్ను జైలుకు పంపండి..: కేసీఆర్



న్యూఢిల్లీ, : తెలంగాణలో పండిన ప్రతి వడ్ల గింజా కొనాల్సిందేనని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో చేపట్టిన నిరసన దీక్ష సాక్షిగా కేంద్రంపై పోరుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సై అన్నారు. ధాన్యం సేకరణలో 24 గంటల్లో మీ నిర్ణయం చెప్పాలని అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఏం ఏం చేయాలో చేసి చూపిస్తామని ఉద్ఘాటించారు. దీక్ష ప్రారంభమయ్యాక 11 గంటల సమయంలో ఆయన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ముందుగా భవన్ ప్రాంగణంలోని అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండలు వేశారు. అనంతరం జ్యోతిబా పూలే ఫొటోకు నివాళులర్పించారు. 12.10 గంటల సమయంలో ఆయన ప్రసంగం ప్రారంభమైంది. ఎవరితోనైనా గొడవ పడవచ్చు కానీ రైతులతో పెట్టుకోవద్దంటూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కేంద్రం వడ్లు కొనాలంటూ తెలంగాణా ప్రజాప్రతినిధులు సుమారు 2 వేల కిలోమీటర్ల దూరం వచ్చి దీక్ష చేస్తున్నారని అన్నారు. ధాన్యం కొనాలన్న డిమాండ్‌తో తెలంగాణ మంత్రిమండలి, రైతులు ఢిల్లీకి ఎందుకు రావాల్సి వచ్చింది? తెలంగాణ రైతులు ఏం పాపం చేశారని కేసీఆర్ ప్రశ్నించారు. అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉండరన్న ముఖ్యమంత్రి, "నిన్ను గద్దె దించే సత్తా రైతులకు ఉంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని హెచ్చరిస్తున్నానన్నారు.

**ధర్మబద్ధమైన డిమాండ్‌తో వస్తే అవమానించారు**

కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలంగాణ మంత్రులను ఘోరంగా అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు నూకల బియ్యం పెట్టమని పీయూష్ గోయల్ అన్నారని గుర్తు చేశారు. ధర్మబద్ధమైన డిమాండుతో మేము వస్తే, ఆయన ఇలా అవమానించారని మండిపడ్డారు. మేము పీయూష్ గోయల్‌ను అడుక్కోవడానికి రాలేదన్న కేసీఆర్, గోయల్ ఇంత సంస్కారహీనంగా ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. ఆయన పీయూష్ గోయల్ కాదు పీయూష్ గోల్‌మాల్ అంటూ కేసీఆర్ ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగు రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, అప్పట్లో తెలంగాణను ఆంధ్రప్రదేశ్‌లో కలపడంతో తెలంగాణలో చేపట్టాల్సిన ప్రాజెక్టుల నిర్మాణం ఆగిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో 30 లక్షల బోర్ బావులు ఉన్నాయని, వాటిపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారని వివరించారు. ఎన్నో కష్టాలకోర్చి తెలంగాణ రైతులు వ్యవసాయం చేయాల్సి వస్తోందని వాపోయారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఉపాధి కోసం 20 లక్షల మంది కార్మికులు దేశంలో నలుమూలలకు వెళ్లారని, 1956 నుంచి మొదలుపెట్టి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతూనే వచ్చామని కేసీఆర్ చరిత్రను గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆనాటి సంగతులను చెప్పుకొచ్చారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే వ్యవసాయానికే అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని, మిషన్ కాకతీయతో భూగర్భ జలాలు పెంచి, వ్యవసాయానికి ఊతమిచ్చేలా చేశామని వివరించారు. అప్పటికి విద్యుత్తు పెద్ద సమస్యగా ఉండేదని, కానీ ఇప్పుడు రైతులకు 24 గంటలూ విద్యుత్తు పవర్ కట్ లేకుండా (మిగతా 2లో..)

# పట్టాభిషిక్తుడైన వైకుంఠ రాముడు..

## భక్తుల జయజయ ధ్వానాలతో భక్తాద్రిగా భద్రాద్రి



భద్రాచలం,(ప్రజాపాలన ప్రతినిధి) : సూర్యచంద్రులు ప్రకాశించినంతకాలం భూమండలంపై సర్వ ప్రాణులు సంచరించినంత వరకు లోక కళ్యాణార్థం, లోక సంరక్షణార్థం రామయ్యే పరిపాలకుడుగా కొలువై ఉండాలంటూ శ్రీరామచంద్రమూర్తిని స్వాగతించగా వైకుంఠ రాముడు శ్రీరామ రాజ్యానికి మహా రాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు. ఆదివారం సీతా సమేతంగా పసుపు వస్త్రములతో భక్తులకు అభయ మిచ్చిన కళ్యాణ రాముడు సోమ వారం సర్వ ఏకాదశి ముహూర్తాన ఎక్కడా లేని విధంగా భద్రగిరికే పరిమితమైన విశిష్ట శంఖు చక్రాలు, ధనుర్బాణాలు ధరించి, వజ్రాల కిరీటం ధారుడై మహారాజుగా దర్శనమిచ్చాడు. భక్తుల జయజయ ధ్వానాలతో భద్రగిరి మార్మోగగా రుత్వికుల వేద మంత్రోచ్చారణలతో భక్తులు ఆధ్యాత్మిక చింతనలో మునిగి తేలగా మహా పట్టాభిషిక్తుడైన భద్రాద్రి రామయ్య చూడటానికి రెండు కళ్ళు చాలని రీతిలో వెలిగిపోయాడు. నేత్ర పర్వంగా సాగిన నీలి మేఘ శ్యాముని మహా పట్టాభిషేక ఘట్టాన్ని కనులారా వీక్షించిన భక్తులు తమ ధన్యమైందంటూ మదినిండా రామయ్యను నింపుకుని తన్మయంలో మునిగి తేలారు. చలువ పందిళ్ల కింద వేంచేసి ఉన్న భక్తజనం ఎప్పుడెప్పుడని ఎదురుచూస్తుండగా.. భద్రాద్రి రామయ్య మేళతాళాలు జయజయ ధ్వానాల భక్తుల కోలాటాల మధ్య ఊరేగింపుగా మిథిలా స్టేడియంలోని కళ్యాణ మండపానికి చేరుకున్నారు. అంతకుముందు రామాలయంలోని యాగశాలలో చతుష్టార్చన హోమాదులు పూర్తయిన తరువాత ఉత్సవ మూర్తులును గిరి ప్రదక్షిణగా మండపానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి మిథిలా స్టేడియంలో (మిగతా 2లో..)

# ప్రారంభమైన సంచలన బహుజన కార్యక్రమం

## "మీలో ఎవరు లెజెండ్ బహుజన్... ప్రశ్న మాది, లక్ష మీది" కార్యక్రమం

### మొదటి హాట్ సీట్ అతిథి బహుజన వాది విజే నారగొని....





హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :మహాత్మా జ్యోతిరావు పూలే 195వ జయంతి ని పురస్కరించుకుని మాస్టర్ కీ టివిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహుజన కార్యక్రమం సోమవారం స్థానిక సామ్రాట్ కాంప్లెక్స్ లో బహుజన నాయకుల మధ్య వైభవంగా ప్రారంభమైంది. పార్స్ తెలంగాణ అధ్యక్షుడు కోలా జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్ర కుమార్, అతిధులుగా విజే నారగొని, అన్వర్ ఖాన్ తదితరులు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి (మిగతా 2లో..)

# నేడు కేబినెట్ సమావేశం

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ సమావేశం నేడు జరనుంది. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించనున్నారు. ప్రగతి భవన్ లో మధ్యాహ్నం 2గంటలకు జరిగే సమావేశానికి మంత్రులతో పాటు చీఫ్ సెక్రకటరీ పాల్గొననున్నారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు, కీలకమైన అంశాలపై సమావేశంలో చర్చించి కేబినెట్ ఆమోదం తెలుపనుంది.

# అప్పుడు పాస్‌పోర్ట్ .. ఇప్పుడు బియ్యం దందా: బండి సంజయ్



హైదరాబాద్: వడ్లు కొనకుంటే కేసీఆర్ గద్దె దిగాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌కు వయసు మీద పడి సోయి తప్పి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ చార్జీలు, కరెంట్ బిల్లుల నుంచి..డైవర్ట్ చేసేందుకు కేసీఆర్ ఢిల్లీ వెళ్లారని చెప్పారు. కమీషన్లకు టీఆర్ఎస్ నేతలు బాగా రుచి మరిగారని మండిపడ్డారు. కేసీఆర్ ఒక పాస్ పోర్ట్ బ్రోకర్ అని ఆరోపించారు. పత్తి, మిర్చి ధర పెరగడానికి కారణం కేంద్రమేనని స్పష్టం చేశారు. రైతు సమన్వయ సమితులు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు మందులో సోడా పోసేవాళ్లకు.. సమన్వయ సమితుల బాధ్యతలు ఇచ్చారని చెప్పారు. ఇసుక, పాస్‌పోర్ట్ దందాలు చేశారని , ఇప్పుడు బియ్యం దందా చేస్తున్నారని బండి సంజయ్ దెప్పిపోడిశారు.



పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినూత్న ప్రోగ్రాం

మీలో ఎవరు లెజెండ్ బహుజన్ — ప్రశ్న మాది – లక్ష మీది

1.బహుజన సంఘసంస్కర్తలు, సామాజిక తత్వవేత్తలు సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన మహానుభావుల చరిత్రలను పాఠ్యపుస్తకాలనుంచి తీసివేసి వారి చరిత్రను మరుగున పెడుతున్న సందర్భంలో వారి చరిత్ర ప్రపంచానికి తెలియపర్చడం.
2.నవతరానికి వారి చరిత్ర స్ఫూర్తిదాయకం కావాలని మరియు రాజకీయంగా మరియు భావితరాలకు స్ఫూర్తిదాతలుగా ఎదగడానికి
3.నిజాలు తెలియపరచి అబద్దాలకు అడ్డుకట్ట వేయడానికి

**FROM 11-04-2022 to 14-04-2022 Programme Schedule**

11-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.00 PM About Inaugural Session
12.00 to 2.00 PM TV Show Entertainments
(4 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM Show Interview
(4 Legendary Members )

12-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.30 PM
Discussion on Bahujana Wadam (1&2)
1. ఈ దేశ అభివృద్ధికి బహుజనవాదం అవసరమా? లేదా?
2. 75 సంవత్సరాలు స్వతంత్ర భారత దేశంలో బహుజనులు అభివృద్ధి చెందలేదు అంటే కారణం నాయకులా? బహుజనులా?
12.30 to 2.00PM TV Show Interview
(2 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM TV Show Interviews
(4 Legendary Members )

13-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM
(4 Legendary Members )
TV Show Interviews
1.30 to 2.30 PM Lunch
2.30 to 5.00 PM TV Show Interviews
(5 Legendary Members )

14-4-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM Discussion on(2)
1.ఎంతో మంది మేధావులు ఉన్న భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్‌నే రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా ఎందుకు ఎన్నుకున్నారు?
1.30 to 2.30 PM Lunch
2.30 to 4.30 PM Discussion on(2)
2.రాజ్యాంగ రచన కమిటీలో 7 సభ్యుల ఉన్నప్పటికీ అంబేడ్కర్ ఒక్కరికే ఎందుకు గుర్తింపు వచ్చింది.
4.30 to 5.30 Pm Discussion on (3)
వైస్రాయి కమిటీ సభ్యుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చేసిన సంస్కరణలు ఏమిటీ?

# ప్రారంభమైన సంచలన బహుజన కార్యక్రమం











(మొదటి పేజీ తరువాయి)

పూల మాల వేసి,తదుపరి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా **జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ..**

మనకోసం కష్టపడ్డ మహనీయుల జీవిత చరిత్రలను భవిష్యత్ తరాలు తెలుసుకోవాలన్నారు.తమ కాలంలో అత్యంత కఠినమైన, అవమానకర మైన పరిస్థితులను ఎదుర్కొన్న మన బహుజన నాయకులు భావి తరాలు బాగుండాలని పడ్డ తాపత్రయాన్ని, సాధించిన లక్ష్యాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.మహిళల విద్యకు ఆద్యురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. సాధించాలన్న సంకల్పం తో పాటు కార్యాచరణ కూడా తప్పనిసరి అని భావి తరాలు మరువొద్దన్నారు.నిస్వార్థంగా పనిచేస్తున్న శివభాగ్యరావు కు వెన్నుదన్నుగా కోలా జనార్దన్, జెబిరాజు వంటి వారు ఉన్నారన్నారు. పట్టుదల, దీక్ష తో లక్ష్యం వైపు ముందుకు సాగాలని బహుజన యువత కు పిలుపునిచ్చారు. నిరంతర మైన శ్రమ,ప్రయత్నం ఉంటే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని,పూలే అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామన్నారు.

**జెబిరాజు మాట్లాడుతూ...**

జై భీం అన్న నినాదం నేడు దేశం ఎల్లలు దాటి ప్రపంచ వ్యాప్తంగా పయనిస్తుందన్నారు. అంబేద్కర్ దార్శనికత కు,పోరాటపటిమకు ఇది నిదర్శనమన్నారు. అగ్ర కులాలు గా చెప్పుకుంటున్న వారు సైతం నేడు జై భీం అనక తప్పట్లేదన్నారు.పూలే జీవిత చరిత్ర తెలుసుకుంటే బహుజనుల కొరకు,వారి అభివృద్ధి కొరకు ఆయన పడిన శ్రమ తెలుస్తుందన్నారు.అంబేద్కర్, పూలే ఆశయాలను ప్రజలకు చేరవేసే భాధ్యత యువత తీసుకోవాలన్నారు. బహుజనులలో సామాజిక చైతన్యం తో పాటు రాజకీయ చైతన్యం తీసుకురావడం బహుజన వాదుల ప్రథమ కర్తవ్యం అన్నారు. పే బ్యాక్ టు సొసైటీ అనే సిద్ధాంతం తో బహుజనుల అభివృద్ధి కి శివ భాగ్యారావు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

**ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ మాట్లాడుతూ..**

సమకాలీన వ్యక్తుల్లో ఫాతిమా షేక్,ఉస్మాన్ షేక్,బేగ్ లు అంబేద్కర్, పూలే స్ఫూర్తితో స్త్రీల విద్య గురించి తపన పడ్డారన్నారు.పూలే దంపతులు విద్య ను అందరికి అందించాలన్న ఆశయం అందరికి స్ఫూర్తి నిస్తుందన్నారు.ఆదిశగా అడుగులు వేస్తున్న పార్స్ కి అభినందనలు తెలిపారు.

**జబర్దస్త్ జీవన్ మాట్లాడుతూ..**

మహనీయుల అనుభవాలు భావి తరాలకు పాఠాలన్నారు. వివక్షను ఎదుర్కొనే తానీ స్థాయికి వచ్చానన్నారు.

**శివ భాగ్యారావు మాట్లాడుతూ..**

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి, స్నేహ టివి,మాస్టర్ కీ (అంబేద్కర్ టీవీ) టీవీ మరియు ప్రజాపాలన దినపత్రిక లతో బహుజన నాయకుల జీవిత చరిత్రలు ప్రజలకు తెలియజేయడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ ఎవరు మీలో లెజెండ్ బహుజన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కూడా బహుజన నాయకుల చరిత్రలు ఊరు వాడ చేరాలనే అని అన్నారు. బహుజన లెజెండ్స్ తమ జీవితాలను సొసైటీకి ఎందుకు అంకితం ఇచ్చారో తెలియజెప్పే కార్యక్రమం ఇది అన్నారు. హైదరాబాద్ లోని సెంట్రల్ కమిటీ తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల లో ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు 200 నుండి 250 మంది బహుజన విద్యార్థుల ను బహుజన నాయకుల కు సంబంధించిన ప్రశ్నలు అడగడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమానికి కావలసిన ఆర్థిక వనరులు స్నేహ సంస్థలకు,ఈ కార్యక్రమానికి ఇచ్చిన దాతల విరాళాల ద్వారా వచ్చినవే అన్నారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో కి తీసుకు వచ్చే బాధ్యత పార్స్ తీసుకుంటుందన్నారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలని, బిసి లు ముఖ్యమంత్రి కావాలని, మహిళలకు సముచిత స్థానం కల్పించాలని, రిజర్వేషన్లు కాకుండా జనాభా దామాషా ప్రకారం రిప్రజెంటేషన్లు ఇవ్వాలన్నదే పార్స్ లక్ష్యం గా పోరాడుతుందన్నారు.కులాలకు అతీతంగా పెళ్లి చేసుకున్న వారిని సమతాకులం గా గుర్తించాలని రెండు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ప్రతీ కమిటీలో కనీసం7 కులాలు ఉండాలన్న సంకల్పంతో పార్లమెంట్, జిల్లా, మండల, ఎం పి టి సి,జెడ్ పి టి సి కమిటీలను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. బహుజనులందరినీ ఏకతాటిపైకి తేవాలని, బహుజన రాజ్యం సాధించడమే పార్స్ ఏకైక లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా మీలో ఎవరు లెజెండ్ బహుజన్ కార్యక్రమానికి సంబంధించిన ప్రోమో ను షూట్ చేశారు, ఈ కార్యక్రమంలో హోస్ట్ గా వ్యవహరించిన ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ మొదటి పార్టిసిపెంట్ విజే నారగొని కి మొదటి ప్రశ్న వేశారు. బ్రహ్మ సమాజం స్థాపించిందెవరు, దీనికి సరైన సమాధానం గా రాజారాం మోహన్ రాయ్ అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జస్టిస్ చంద్ర కుమార్, జెబిరాజు, డైరెక్టర్లు డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు,అంబేద్కర్ ఛానల్ డైరెక్టర్ ఆరేపల్లి రాజేందర్, కుసుమ భోగరాజు లతో పాటు వశపాక నర్సింహ,డి ఎం రవిప్రసాద్,శ్రీ ప్రకాష్, ఓ.నాగేశ్వరరావు,పసుల రాం మూర్తి తదితరులు పాల్గొన్నారు.




## మాస్టర్ కీ(అంబేద్కర్ టివి) ఛానల్ లో భారీగా వాటాలు కొన్న నేరేళ్ల కోటేశ్వరరావు...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా, బహుజనులను మీడియా అధిపతులుగా చేయాలనే సత్సంకల్పంతో 26 నవంబర్ 2020 న ప్రారంభమైన మాస్టర్ కీ ఛానల్. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా నేడు శాటిలైట్ ఛానల్ గా రూపాంతరం చెందగా ఈ ఛానల్ లో భారీగా 34 లక్షల రూపాయల విలువైన వాటాలు కొనుగోలు చేశారు అంబేద్కర్ టివి డైరెక్టర్ నేరేళ్ల కోటేశ్వరరావు. ఈ సందర్భంగా స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు నేరేళ్ల కోటేశ్వరరావు ని అభినందించారు

## లడక్ బజారులో ఓ ఇంట్లో షాట్ సర్క్యూట్ తో ఇంట్లో 2 లక్షల విలువ చేసే వస్తువులు,సామాగ్రి దగ్ధం



మధిర, ప్రజాపాలన ప్రతినిధి : అయ్యప్ప స్వామి గుడి దగ్గర బంకా మైమాక్రావు ఇంట్లో షాట్ సర్క్యూట్ జరిగి 2 లక్షల విలువ చేసే వస్తువులు దగ్ధ మైనట్లు ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తెలిపారు. షాట్ సర్క్యూట్ తో ఫ్రిజ్ లో నుంచి మంటలు వచ్చి ఇవి దగ్ధమైనట్లు ఆయనతెలిపారు. ఈ ప్రమాద స్థలానికి ఫైర్ సిబ్బందిహాజరై షాట్ సర్క్యూట్ జరిగిన తీరును పరిశీలించారు.

## పట్టాభిషిక్తుడైన వైకుంఠ రాముడు..

(మొదటి పేజీ తరువాయి)

విశ్వక్షేణ పూజ, పుణ్యహ వచనం నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ పట్టాభిషేక మహోత్స వం జరిగింది. ఈ సందర్భంగా మహా పట్టాభిషేకం విశిష్టత, రామయ్య పరిపాలన, ఒక పుత్రునిగా, సోదరునిగా, భర్తగా, మిత్రునిగా, వీరుడిగా, రాజుగా ఆదర్శ ప్రాయమైన శ్రీసీతారామ చద్రస్వామి సత్య పరాక్రమం, సుపరిపాలన, శరణన్న సమస్త జీవకోటికి అభయహస్తమిచ్చే వైకుంఠ రాముడి దివ్య చరిత్ర గురించి పండితులు భక్తులకు వివరించారు. మహా పట్టాభిషేకంలో భాగంగా సోమవారం తెల్లవారు జామునే గం.4.00 లకు రామాల యం తలుపులు తెరిచారు. ముందు గా సుప్రభాత సేవ, ఆరాధన, బాలబోగం, నివేదన, సేవాకాలం, బలిహరణం, మంగళశాసనం నిర్వహించారు. ఉదయం గం.6లకు దేవస్థానం నాదస్వర విధ్వాంసుల చేత కచేరి నిర్వహించారు. గం.7లకు భద్రుని మండపంలో శ్రీరామ పాదుకలకు అభిషేకం నిర్వహించారు. గం.9లకు కళ్యాణ మూర్తులైన స్వామికి అలంకరణ చేశారు.

ముందుగా నదీ, సముద్ర జలాలు ఉన్న కళశాలను రుత్వికులు శిరస్సు పై పెట్టుకుని కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. అనంతరం స్వామిని గర్భగుడి నుండి యాగశాలకు తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిం చిన అనంతరం ఊరేగింపుగా మిథిలా స్టేడియంలోని కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. గం.10.30లకు మహా పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమ తంతును ప్రారంభించారు. ఈ మిథిలా కళ్యాణ మండపంలో స్వామికి విశ్వక్షేణ పూజ, పుణ్యహవచనం నిర్వహించారు. ఆతరువాత పూజలు ఉపయోగించే ద్రవ్యాలకు సంప్రోక్షణ చేశారు. పట్టాభిషేకం నిర్వహించే రుత్వికులకు వస్త్రాధరణ చేశారు. నదీ జలాలతో మండపాన్ని సంప్రోక్షణ చేశారు. స్వామికి శ్రీరామ పాదుకలు, రాజముద్రికలు సమర్పించారు. అంతే కాకుండా శ్రీరామ దాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, రాజముద్రికను సమర్పించారు. స్వామివారి ఖడ్గం, రామమాడ, సుదర్శన చక్రం, శంఖు, ఛక్రాలు, ముత్యాల హారం, కిరీటాన్ని ధరింపచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ తమిళసై స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామికి నదీ జలాలతో సంప్రోక్షణ చేశారు. ఆ జాలాలను భక్తులపై చల్లారు. దీని వల్ల చేసిన పాపాలు తొలగిపోయి మోక్ష సిద్ధి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, దేవస్థానం ఇవో బి.శివాజీ, వివిధ శాఖల అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పట్టాభిషేకంలో ప్రొటోకాల్ వివాదం**

గవర్నర్ తమిళిసై ముఖ్య అతిధిగా విచ్చేసిన మహాపట్టాభిషేకంలో ప్రొటోకాల్ వివాదం తలెత్తింది. గతంలో ఇఎస్ఎల్ నర్సింహన్ గవర్నర్గా ఉన్న సమయంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐటిడిఎ పీవో తప్పనిసరిగా హాజరయ్యేవారు. ఓ విధంగా చెప్పాలంటే గవర్నర్ వచ్చే ఈ కార్యక్రమానికి ప్రొటోకాల్ తప్పనిసరి. అటువంటిది సోమవారం జరిగిన పట్టాభిషేక కార్యక్రమానికి జిల్లా బాస్లు ఎవరూ హాజరు కాలేదు. పీవో మొదలుకొని అందరూ ఒక్కసారిగా సెలవు పెట్టారు. దీంతో గవర్నర్కు అవమానం జరిగినట్లుగా పలువురు చర్చించుకున్నారు.

# దమ్ముంటే నన్ను జైలుకు పంపండి..: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు 1 కోటి ఎకరాల అదనపు భూమిని సాగులోకి తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దీనికి ప్రశంసించాల్సింది పోయి, మమ్మల్ని అవమానాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.

**బిచ్చం అడగట్లేదు-హక్కులు అడుగుతున్నాం**

ప్రధానమంత్రి మోదీ రైతులకు క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని కేసీఆర్ జోస్యం చెప్పారు. ఈ దేశ రైతులు బిచ్చం అడగడం లేదు, హక్కులు కోరుతున్నారని వ్యాఖ్యానించారు. కొత్త వ్యవసాయం విధానం రూపొందిస్తే మేం కూడా మీకు సహకరిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. లేదంటే మిమ్మల్ని గద్దె దించి, మేమే కొత్త పాలసీ తయారు చేసుకుంటామని సవాల్ విసిరారు. పంట మార్పిడి చేయమని కేంద్రం చెబితే, తాము గ్రామ గ్రామానికి, ప్రతి రైతుకూ పంట మార్చాలని చెప్పామని వెల్లడించారు. కానీ వాళ్ల పార్టీకే చెందిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ "మీరు వరి వేయండి. ప్రతి గింజా మేం కొంటాం" అన్నారని కేసీఆర్ మండిపడ్డారు. అప్పట్లో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాట్లాడిన వీడియోను సభా ప్రాంగణంలో ప్లే చేసి చూపించారు. అనంతరం కేసీఆర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ టీఆర్ఎస్ శ్రేణులు రైతుల కోసం ఇక్కడ ధర్నా చేస్తుంటే, బీజేపీ నేతలు అక్కడ హైదరాబాద్లో ధర్నా చేస్తున్నారు. వాళ్లకు సిగ్గుందా అని ప్రశ్నించారు. ఏ ఉద్దేశంతో వారు ధర్నా చేస్తున్నారో చెప్పాలన్నారు.

**మీ దగ్గర డబ్బు లేదా? మనసు లేదా?**

రైతుల విషయంలో తాడో పేడో తేల్చుకుంటామని కేసీఆర్ స్పష్టం చేశారు. కేంద్రంపై పోరాటానికి తెలంగాణా ప్రజలు, రైతులు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. తెలంగాణా ప్రభుత్వం రైతులను గంగలో ముంచేంత బలహీనమైందని స్పష్టం చేశారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యం కొనేందుకు ప్రధాని దగ్గర డబ్బు లేదా.. మనసు లేదా అని ఆయన తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. రైతులకు రాజ్యాంగబద్ధ రక్షణ దొరికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. టికాయత్ను ఎన్నో విధాలుగా అవమానించారని, దేశద్రోహి, ముఖ్యమంత్రి అన్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. తామంతా రాకేశ్ టికాయత్ పోరాటానికి మద్దతిస్తున్నామని, తెలంగాణా ప్రజానీకం ఆయన వెంట ఉంటుందని కేసీఆర్ వెల్లడించారు.

**నియంతలే మట్టిలో కలిశారు-మీరెంత?**

దేశంలో వేం సృష్టించే భూకంపానికి పీయూష్ గోల్మాల్ కూడా పరుగులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. హిట్లర్, ముస్సోలిన్, నెపోలియన్ వంటి ఎందరో నియంతలు మట్టిలో కలిసిపోయారు. ఇక మీరెంత అంటూ కేసీఆర్ ధ్వజమెత్తారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ రంగానికి అప్పగించి, రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రానికి ఎదురు తిరిగితే ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో దాడులు చేస్తారని ఆయన చెప్పుకొచ్చారు. బీజేపీలో అందరూ సత్యహరిశ్చంద్రులే ఉన్నారా? ఈడీ, సీబీఐ ఏ బీజేపీ నేత ఇంటికీ వెళ్లవంటూ ఎద్దేవా చేశారు. నన్ను జైలుకు పంపుతామంటున్నారు. దమ్ముంటే రమ్మనండి%"%  నన్ను జైలుకు పంపమనండి అంటూ సవాల్ విసిరారు.

**త్వరలో మా నిర్ణయం చెప్తాం**

రాష్ట్రంలో ఉన్న చోటా మోటా కుక్కలు మొరుగుతున్నాయని దుయ్యబట్టారు. తెలంగాణ కోసం ఎంతో చేశాం, ఇప్పుడు దేశం కోసం చేస్తామని కేసీఆర్ తేల్చి చెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం దేశవ్యాప్తంగా ఒక విధానం ఉండాలని నొక్కి చెప్పారు. ఒకే విధానం లేకపోతే రైతులు రోడ్ల మీదికి వస్తారని హెచ్చరించారు. నరేంద్ర మోదీకి, పీయూష్ గోయల్కు రెండు చేతులూ జోడించి కోరుతున్నా, మిగతా దేశంలో ఎలా ధాన్యం కొంటున్నారో.. మా దగ్గర కూడా అలాగే ధాన్యం కొనండంటూ ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి ఎన్నికల తర్వాత మా వ్యూహాలు, ప్రణాళికలు రచించుకుని ముందుకెళ్తామని స్పష్టం చేశారు. మా ధాన్యం ప్రధాని కొంటే సరి. కొనకపోయినా ఫర్వాలేదన్నారు. మేమంత పేదవాళ్లమేమీ కాదు, రెండు మూడు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లపై నిర్ణయం తీసుకుంటామని కేసీఆర్ భరోసానిచ్చారు. వైద్య పరీక్షలు, పంటి చికిత్స తర్వాత నిరసన దీక్షలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్ 9 రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని వెంటనే హైదరాబాద్ వెళ్లిపోయారు.

# జిల్లాలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 11, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా కేంద్రంలో వలు సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద ఆధునిక యుగ నిర్మాతగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, బ్రాహ్మణ వాదానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య వరచడానికి శాయుశక్తులా కృషిచేశారని. విప్లవాత్మక ఆలోచనలను, యదార్థ జీవన చిత్రాలను సామాన్య ప్రజలకు పరిచయం చేశారు. . కొత్త



సమీకరణలు, నవీన ఆలోచనలు జ్యోతిరావుపూలే లోని విభిన్న కోణాలను స్పృశించటంలో ముందడుగు వేశాయి. నేటి సమాజంలోని విద్యార్థులు, ప్రజలు కార్మికులు, మేధావులు అందరు మహాత్మ జ్యోతి రావుపూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అలీమ్,రాజు, లింగయ్య, శేఖర్,లవన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**సమాజ్ వాదీ పార్టీ ఆధ్వర్యంలో**

మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ యాదవ్ జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ కార్యకర్తలు కిరణ్, రంజిత్, ఉదయ్,అక్షయ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

**జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో ..**

జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని డి ఐ ఇ ఓ శైలజ, విద్యార్థి సంఘాల నాయకులు పూలవమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు తరాల విద్యార్థిని,విద్యార్థులు మహనీయులు చూపిన మార్గాల్లో పయనించి సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్,అల్లి సాగర్ యాదవ్ వైస్ చైర్మన్ , జుమ్మిడి గోపాల్ కన్వీనర్,చేరాల వంశీ, సబ్బని రాజేంద్రప్రసాద్, ఎం.శేఖర్ నాగ మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

**తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో**

బెల్లంపల్లి చౌరస్తా లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్ హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మేంత్యాల సంతోష్, బోయిని హరికృష్ణ, వైద్య భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 195వ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా జరిగాయి వద్దగల బాబు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత జ్యోతిరావు పూలే దక్కిందని దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరు ప్రఖ్యాతులు పొందిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి గొప్పగా స్కూల్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, చరణ్ నాయక్, శంకర్ నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినులు జ్యోతిరావు పూలే ఘనంగా నివాళులర్పించారు .

## మధు విద్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



వైరా : మధు విద్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు విద్యాసంస్థల చైర్మన్ మంల్లెంపాటి వీరభద్రరావు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ సామాజిక అసమానతలకు, మూఢ నమ్మకాలకు, కుల అణచివేతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే జీవితాంతం ఉద్యమించారని అన్నారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహిళలు అక్షరాస్యులు కావాలనే దృఢ సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలేని భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా తీర్చి దిద్దారని అన్నారు. పూలే ఆశించిన లక్ష్యాలు నేటికి నెరవేరని పరిస్థితి ఉందని, ఆయన ఆశయాల సాధన కోసం పని చేయడమే పూలే జయంతి రోజున మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు అందరూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే 195 వ జయంతి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి : జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనబాంధవావుడు జ్యోతిరావు పూలే సమసమాజ స్థాపన లో నిత్య స్ఫూర్తి దాతగా నిలిచిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సత్యనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు మొగిలి గణేష్,మున్సిపల్ అధ్యక్షులు బూడిద నరసింహారెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి, లింగం శ్రీకాంత్,మండల ఉపాధ్యక్షుడు మంకాల బాలకిషన్‌సీనియర్ నాయకులు ఉడతల నరసింహ గౌడ్, గుండ్ల యాదయ్య గౌడ్, శేఖర్గౌడ్, మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దిష్టిబొమ్మను దహనం చేసిన కార్మిక సంఘాల, జేఏసీ నాయకులు



బెల్లంపల్లి ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల మందమరి ఏరియా శాంతి ఖని, గని లో ప్రమాదవశాత్తు మరణించిన కందుల లక్ష్మీనారాయణ, అనే కాంట్రాక్ట్ కార్మికుని కుటుంబానికి గని ప్రమాదంగా గుర్తించి ఆయన కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కార్మిక సంఘాల జేఏసీ నాయకులు చేశారు, స్థానిక కాంట చౌరస్తాలో సోమవారం నాడు సింగరేణి యాజమాన్యం దిష్టిబొమ్మను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, శాంతి ఖని గని లో అండర్ గ్రౌండ్ లో ప్రమాదవశాత్తు ఇటీవల మరణించిన కందుల లక్ష్మీనారాయణ, మృతిని గని ప్రమాదంగా గుర్తించి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కార్మిక సంఘాల జేఏసీ, మరియు కాంట్రాక్టు కార్మికులు, ఆందోళన కార్యక్రమాలు చేయడంలో భాగంగా, సోమవారం నాడు సింగరేణి యాజమాన్యం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం లక్ష్మీనారాయణ మృతిపై వెంటనే చర్యలు తీసుకొని ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని లేనిచో భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించుకొని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు, మరియు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు చాంద్ పాషా, బ్రహ్మానందం, నీరటి రాజన్న, దూలం శ్రీనివాస్, అంబాల మహేందర్, టి, మనీ రామ్ సింగ్, పాల్గొన్నారు మరియు భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకొని ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ మరింత ముందుకు పోయే విధంగా కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగింది.

## వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు ఉద్యమం: రేణికుంట్ల ప్రవీణ్




బెల్లంపల్లి, ఏప్రిల్ 11 , ప్రజా పాలన ప్రతినిధి: ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ రాష్ట్రంలో రైతులు వేసిన రెండవ పంటను, పండించిన వరి ధాన్యాన్ని, చివరి గింజ కొనే వరకు, కేంద్ర ప్రభుత్వంపై, కె ని ఆ ర్ నాయచనల మేరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని, మంచి ర్యాల జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ అన్నారు.సోమవారం నాడు ఢిల్లీలోని తెలంగాణ భవన్లో, కెసిఆర్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షలో పాల్గొన్న ఆయన "ప్రజా పాలన " ప్రతినిధితో చరవాణి లో మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంపై, సవతి తల్లి ప్రేమను, వివక్షను, అనుసరిస్తున్న విధానాన్ని, దేశం మొత్తానికి తెలిసేలా, సోమవారం నాడు ఢిల్లీలోని తెలంగాణ భవన్లో చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొన్నట్లు మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ తెలిపారు. , ఒకే దేశం, ఒకటే ధాన్య సేకరణ విధానం, ఉండాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష విజయవంతం అయిందని, కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో ని రైతులు పండించిన వేసంగి పంట వరి ధాన్యాన్ని, కేంద్రం లో వున్న బీజేపీ ప్రభుత్వం, కొనుగోలు చేసే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, కెసిఆర్ ఇచ్చిన ప్రతి పిలుపును పుచ్చుకొని నిరసన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

## భార్య చావుకు కారణమైన భర్తను కోర్టుకు డిమాండ్ చేసిన ఎస్సై కవిత

బోనకల్, ఏప్రిల్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొండేటి మాధవి(31) భర్త ఆంజనేయులు కాపు కులమునకు చెందిన గృహిణి 2006 సంవత్సరంలో ఆంజనేయులు తో వివాహం జరిగినది. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మాధవి భర్త ఆంజనేయులు తాగుడుకు బానిసై పని చేయకుండా జులాయిగా తిరుగుతూ ఉండేవాడని, భార్య మాధవికి మానసికంగా, శారీరకంగా హింసించే వాడని, గత నెల మార్చి 16 వ తారీకున భర్త ఆంజనేయులు మద్యం తాగి వచ్చి మాధవిని కొట్టడంతో జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు త్రాగగ వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళినారు. చికిత్స పొందుతూ మరుసటి రోజు మార్చి 17వ తారీఖున మరణించింది. మృతురాలి అక్కయ్య తోట స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది. మృతురాలిని వేధింపులకు గురిచేసి ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్త ఆంజనేయులును ఏప్రిల్ 11వ తారీకున సోమవారం ఉదయం 10గంటల సమయంలో బోనకల్ ఎస్ఐ తేజావత్ కవిత తన సిబ్బందితో నారాయణపురం గ్రామంలోని ముద్దాయి ఇంటి వద్ద అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం మధిర కోర్టుకు హాజరుపరిచారు.

## మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



బోనకల్, ఏప్రిల్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో శ్రీ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంతోటి మాణిక్యమ్మ మెమోరియల్ ట్రస్ట్ మరియు స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన బీజేపీ యువనేత బీపీ నాయక్ ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ పూలే జీవిత ముఖ్య ఘట్టాలను ఆవిష్కరించారు.సమసమాజ స్థాపన కోసం పూలే,సావిత్రి బాయి పడిన వ్యయప్రయాస గురించి భావితరాలకు వాళ్ళు ఇచ్చిన స్ఫూర్తిని వివరించారు.నిర్వాహకులు అంతోటి శివ, స్వేరో జిల్లా అధ్యక్షులు జగదీష్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ, సిపిఎం బోనకల్ గ్రామ కార్యదర్శి తెల్లకుల శ్రీనివాస్, వార్డు సభ్యులు అరుణ కుమారి, ఉప్పర శీను, జనసేన నాయకులు తాళ్లూరి డేవిడ్, బీఎస్పీ నాయకులు గంధం వంశి ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## "అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిబా పూలే"

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 11 (ప్రజాపాలన, ప్రతినిధి) : అణగారిన వర్గాల అభ్యున్నతికి, కుల వ్యవస్థ నిర్మూలన కోసం, అహర్నిశలు కృషిచేసి,ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే 196 వ జయంతి ఉత్సవాలలో జిల్లా అదనపు కలెక్టర్లు వరుణ్ రెడ్డి, రాజేశం, తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీలకు 19 సం లు నిండిన తర్వాతనే వివాహం చేయాలని, మహిళలకు విద్య, సమాన హక్కుల కోసం పూలే ముందున్నారని తెలిపారు. మహిళల అభ్యున్నతికి కృషి చేశారని, తన భార్య సావిత్రి బాయి పూలే ను అధ్యాపకురాలిగా తీర్చిదిద్ది మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచారని,1848 లో బాధితుల కోసం మొదటి పాఠశాలను స్థాపించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు అణిచివేత,వివక్షకు గురవడానికి కారణం చదువు లేకపోవడమే అని, అందరికీ విద్యను అందించే దిశగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సురేష్, సత్యనారాయణ, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ భేరిని విజయవంతం చేయండి...



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 11 :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన రాజ్యాంగ పరిరక్షణ ఈ యుద్ధ భేరిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్కప్ప పిలుపునిచ్చారు. సోమవారం కొడంగల్లో యుద్ధభేరి పోస్టర్ను ఎంఆర్పిఎస్ నాయకులతో కలిసి విడుదల చేశారు. మంగళవారం హైద్రాబాద్ లో ఉదయం పది గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరా పార్కు వరకు మహార్యాలీ నిర్వహించి మధ్యాహ్నం రెండుగంటలకు యుద్ధభేరీ సభ జరుగుతుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరి సభకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మీ , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థాపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమానందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.సీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ చిరాల | Rs 1,000/- |
| 11.కాగిత సుందర దాస్ టీచర్ స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 12, ఏప్రిల్ 2022

## ఒకే దేశంలో ద్వంద్వ ప్రమాణాలా?

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల దేశ రైతాంగం ఆందోళన చెందుతున్నది. వారి నిర్ణయాలు పరిశీలిస్తే రైతులపై వారికున్న కక్ష, దుగ్ధలు అర్థమవు తాయి. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్రం మూడు సాగు చట్టాలు తీసుకువచ్చి విఫలమైంది. ఇప్పుడు వ్యవసాయ కరెంట్ మోటర్లకు మీటర్లు బిగించే చట్టాన్ని తెచ్చి రైతులకు భారాన్ని మోపేందుకు ప్రయత్నం చేస్తున్నది. ఇప్పటికే రైతులు అనేక వ్యయభారాలతో కుంగి పోతున్నారు. దీనికి తోడు ఇప్పుడు కరెంటు బిల్లులను వడ్డించాలనడం విడ్డూరం. రైతులను క్లిష్ట పరిస్థితుల నుంచి బయట పడే సేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్ని స్తోంది. అందులో భాగంగానే ఉచిత విద్యుత్తును అందిస్తు న్నది. అయినా కేంద్రం తెచ్చే రైతు వ్యతిరేక చట్టాల వల్ల మీటర్లను బిగించే పరిస్థితి ఏర్పడుతున్నది. దేశంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడేండ్లయింది. కానీ సామాన్య ప్రజానీకానికి, రైతాంగానికి వారితో ఒరిగిందేమీ లేదు. కాగా కష్టాలు పెరిగాయి. ముఖ్యంగా తెలంగాణ మీద కేంద్రం వివక్ష చూపుతున్నది. రైతులను నట్టేట ముంచడమే పనిగా పెట్టుకున్నది. రైతులు ఏ పంట పండించినా దానికి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసే బాధ్యత కేంద్రానిదే. అయినా పంటల కొను గోళ్లపై ఆంక్షలు పెట్టడం వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీయడమే. ఆరేండ్లలో వరికి రూ. 470 మద్దతు ధర పెంచిన కేంద్ర ప్రభుత్వం... యూరియా, ఎరువులు, విత్తనాలు, పెట్రోల్, డీజిల్ ధరలను అంతకన్నా ఎక్కువగా పెంచింది. ఇదంతా రైతాంగాన్ని దోచుకోవడమే. ఇప్పటికైనా కేంద్రం దిగిరాకుంటే, కేంద్రంపై ఉద్యమ స్ఫూర్తితో యుద్ధం తప్పదు. తెలంగాణ రైతుల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి అలుపెరుగని పోరాటం చేస్తున్నది. కేంద్ర వ్యవసాయ విధానంలోని డొల్లతనాన్ని టీఆర్ఎస్ బట్టబయలు చేస్తున్న తీరును పలువురు జాతీయ విపక్ష నేతలు ప్రశంసిస్తున్నరు. ఇప్పుడు జరగాల్సింది ఇదేన ంటున్నరు. ఒకవైపు టీఆర్ఎస్ రైతుల బాగు కోసం పోరాడుతుంటే మన రాష్ట్ర విపక్ష నేతలు సహాయ నిరాకరణతో పీత రాజకీయాలు చేస్తున్నరు. దేశానికి రైతే వెన్నెముక అని మాటల్లో చెప్తూనే మోదీ సర్కార్ కర్షకులను కన్నీట ముంచుతున్నది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనమంటే కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను మార్కెట్ శక్తుల కోరలకు బలి చేస్తున్నది. తెలంగాణలో యాసంగి పంటగా వచ్చే వరిధాన్యాన్ని కొనేది లేదని చెప్పటం బాధ్యతా రాహిత్యమే కాదు, వివక్షాపూరితం కూడా. వానకాలం నుంచి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ కేంద్రం ధాన్యం కొనుగోలు చేయడం లేదు. రైతుల ఇబ్బందులు, కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రైతుల ముంగిటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం కొన్నది. కేంద్రం మాత్రం రైతులను ఇబ్బందులు పెట్టేలా వ్యవహరిస్తున్నది. సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నంతో కాళేశ్వరం ప్రాజెక్టు కింద పెద్ద ఎత్తున రిజర్వాయర్లు నిర్మించారు. దీంతో ఈ ప్రాంతానికి పుష్కలంగా సాగునీరు అంది వరి విస్తీర్ణం పెరిగింది. ఈ విషయం తెలుసుకోకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కిరికిరీ పెడుతోంది. ఒకే దేశంలో రెండు విధానాలు ఎలా ఉంటాయి? పంజాబ్ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం కేంద్రం కొనుగోలు చేస్తున్నది. తెలంగాణ ప్రాంత రైతులు పండించిన ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయరనేది సూటి ప్రశ్న! దీనికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమా ధానం చెప్పడం లేదు. పైగా అవమానిం చేలా కేంద్ర మంత్రి మాటలున్నాయి. గత యాసంగితో పోల్చుకుంటే ఈ సారి రాష్ట్ర ప్రభుత్వ సూచనతో రైతులు వరి సాగును కొంత తగ్గించారు. అయినా ధాన్యం కొనుగోలు చేయలేమని సవా లక్ష కారణాలను కేంద్రం ఏకరువు పెడుతోంది. మరో నెల రోజులైతే, యాసంగి ధాన్యం రైతుల చేతికి వస్తుంది. ఈ లోగా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. తెలంగాణ ప్రజలను నూకలు తినమని అన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పార్టీకి నూకలు చెల్లడం ఖాయం. నూకలు తినాలన్న వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకో వాల్సిందే. తెలంగాణ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుండడంతో వారు అధిక దిగుబడులు సాధిస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా వ్యవహ రించాల్సిన కేంద్రం, తెలంగాణ రైతాంగాన్ని తిప్పలు పెట్టడం సరికాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు రేషన్ బియ్యం పరిస్థితి దారుణంగా ఉండేది. నూకలు, పురుగుల బియ్యం సరఫరా అయ్యేవి. పంజాబ్ నుంచి వచ్చిన బియ్యం ఏ మాత్రం నాణ్యత లేకుండా ఉండేవి. అలాంటి బియ్యం తిన్న అనుభవమున్న తెలంగాణ ప్రజలకు... రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్థానికంగా పండించిన ధాన్యాన్ని ఆడించిన తర్వాత వచ్చిన నాణ్యమైన బియ్యాన్నే ప్రభుత్వం పంపిణీ చేస్తు న్నది. ఈ తరుణంలో యాసంగి బియ్యాన్ని మర ఆడించి వచ్చిన నూకల బియ్యాన్ని మీ ప్రజలకు తినడం అలవాటు చేయండని కేంద్రమంత్రే అనడం చూస్తే వారి అహంకారం ఏంటో అర్థమవుతుంది. ఇదంతా చూస్తుంటే... రాష్ట్రం ఏర్పాటుకు ముందు పరిస్థితి రావాలని కేంద్రం కోరుకుంటున్నట్లుంది. తెలం గాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాలకూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తున్నది. కేంద్రం పెద్దన్న పాత్రలో ఉంటూ రాష్ట్రానికి న్యాయం చేయాల్సిందిపోయి అన్యాయం చేస్తోంది. అన్ని రాష్ట్రాలనూ సమానంగా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం తమకు నచ్చిన చోట ఒకలా, నచ్చని చోట మరోలా చూస్తున్నది. ఇలా పక్షపాతంతో... కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాష్ట్ర రైతాంగాన్ని గోస పెట్టడం ఎంతవరకు సమంజసమో కేంద్రం ఆలోచించాలి.

# ఒప్పుకొందామా? తప్పందామా?




చైనాతో మనకున్న తూర్పు, పశ్చిమ సరిహద్దుల వివాదం విషయమై భారతదేశ అనిశ్చయాత్మకత గురించి ఎ.ఎస్. భాసిన్ రాసిన పుస్తకం కలవరపరిచే అనేక ప్రశ్నలను రేకెత్తించింది. బ్రిటిష్ కాలం నుంచి 1954 వరకు సర్వే ఆఫ్ ఇండియా వారి ప్రపంచ పటాలలో చైనాతో భారత్ పశ్చిమ సరిహద్దు కచ్చితమైన కొలతలు లేకుండానే ఉండిపోయింది. భౌగోళిక కచ్చితత్వం కోసమని నెహ్రూ ఎలాంటి కారణం గానీ, చైనా అంగీకరిస్తుందన్న నమ్మకం గానీ లేకుండా ఏకపక్షంగా భారత్‌లో కలిపేయడానికి అక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నారు. మ్యాపులో ఉన్నా, లేకున్నా భారత్ సరిహద్దు భూభాగాలు భారత్‌వే అనే నెహ్రూ మంకుపట్టు దేశానికీ, ఆయనకూ వినాశకరంగా పరిణమించాయి. కరోనా ప్రబలత గొప్ప పఠనావకాశాన్ని కలిగించింది. దురదృష్టం, ఆ చీకటి రోజుల్లో ప్రచురణతో వెలుగును చూసిన ఎన్నో పుస్తకాలు యోగ్యతను కలిగి ఉండి కూడా పాఠకుల దృష్టి ధ్యాసల్ని తమ వైపునకు మరల్చుకోలేక పోయాయి. అవతార్ సింగ్ భాసిన్ రాసిన 'నెహ్రూ, టిబెట్ అండ్ ఇండియా' ఇందుకొక ప్రముఖమైన ఉదాహరణ. చైనాతో మనకున్న తూర్పు, పశ్చిమ సరిహద్దుల వివాదం విషయమై భారతదేశ అనిశ్చయాత్మకత గురించి ఆ పుస్తకం కలవరపరిచే అనేక ప్రశ్నలను రేకెత్తించింది. సమస్యను పరిష్కరించడంలో జవహర్‌లాల్ నెహ్రూ ఎలా తన బాధ్యతారాహిత్యాన్ని కనబరిచిందీ సంకేతపరచింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలోని చరిత్ర విభాగానికి ముప్పై ఏళ్ల పాటు అధిపతిగా ఉన్న తర్వాత భాసిన్ రాసిన పుస్తకం కనుక ఇందులో పొందుపరచిన అంశాలతో వివాదించడం కష్టమే. ముఖ్యంగా తన వెల్లడింపులకు ఆయన అనేక వాస్తవాలను జోడించినప్పుడు. పుస్త కంలో ఆయనేం రాసిందీ క్లుప్తంగా చెబుతాను. బ్రిటిష్ కాలం నుంచి 1954 వరకు సర్వే ఆఫ్ ఇండియా వారి ప్రపంచ పటాలలో చైనాతో భారత్ పశ్చిమ సరిహద్దు కచ్చితమైన కొలతలు లేకుండానే ఉండిపోయింది. భౌగోళిక కచ్చితత్వం కోసమని నెహ్రూ ఎలాంటి కారణం గానీ, చైనా అంగీకరిస్తుందన్న నమ్మకం గానీ లేకుండా ఏకపక్షంగా భారత్‌లో కలిపేయడానికి అక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నారు. ఆ ఎంపిక పట్ల ఆనాటి మన విదే శాంగ కార్యదర్శులిద్దరూ ఆర్.కె. నెహ్రూ, సుబిమల్ దత్ ఉదాసీనంగా ఉండిపోయారు. ఆర్.కె. నెహ్రూ అనడం...'అక్సాయ్‌చిన్ మాది' అనేందుకు మన దగ్గర బలమైన వాదన లేదని నిపుణులు అంటున్నా రని. సుబిమల్ దత్ కూడా అదే మాటను ఇంకోలా చెప్పారు. 'పశ్చిమ సరిహద్దు'ల నిర్ణయం నిర్దిష్టంగా లేదని! అయితే నెహ్రూ తను అనుకున్నదానిపైనే ఉండిపోయారు. అక్సాయ్‌చిన్ భూభాగంలో మన వాడకమే ఎక్కువ కనుక, పైగా అక్కడున్నవి అధికంగా మన ఆచారాలే కనుక అది మనదే అవుతుందని నెహ్రూ అభిప్రాయం. ఆయన చెప్పిన వాడుకకూ, ఆచారాలకూ తగిన రుజువులు లేవని భాసిన్ తన పుస్తకంలో రాశారు. "అధ్వాన్నం ఏమిటంటే, అక్సాయ్‌చిన్‌ను తన భూభాగంగా నిలబెట్టుకునే ప్రయత్నం ఏదీ భారత్ గట్టిగా చేయక పోవడం! 1954లోనే అక్సాయ్‌చిన్‌ను కలుపుకొంటూ సరిహద్దుల్ని మార్చిన భారత్ ఆ ప్రాంతంలో సైనిక, రాజకీయ, పాలనా పరమైన ఉనికిని చాటుకునేందుకు ఎలాంటి చర్యా తీసుకోలేదు. అక్కడ ఒక చెక్ పోస్ట్ లేదు. సార్వభౌమాధికారాన్ని ప్రకటించే విధంగా ఒక పతా కాన్ని ఎగరేసింది లేదు. హక్కును పొందేందుకు మ్యాప్‌పై ఒక గీత గీసుకుంటే చాలు అని భారత్ భావించినట్లుంది" అని భాసిన్ వ్యాఖ్యానించారు. ఇంకా ఘోరం ఏంటంటే, అక్సాయ్‌చిన్ ప్రాంతంలో చైనా 120 కిలోమీటర్ల రహదారి నిర్మించుకుంటూ వచ్చిన ఏడేళ్ల కాలంలో ఆ సంగతి భారత్‌కు తెలియకపోవడం! 1957లో ఆ సంగతిని కనిపెట్టినా భారత్ నిరసన కేవలం అనధికారికంగానే ఉండిపోయింది. పైగా మన అభ్యంతరం ఎలా ఉందో చూడండి... అక్సాయ్‌చిన్‌లో రహదారిని నిర్మించిన చైనా కార్మికులకు ఇండియా వీసా లేదని మన ఫిర్యాదు. మరీ హాస్యాస్పదం... సరిహద్దు గస్తీ విధుల్లో ఉండగా అదృశ్యం అయిన భారత సైనికుల ఆచూకీ తెలుసుకోవడం కోసం చైనా సహాయాన్ని భారత్ కోరడం. 'తెలిస్తే మేమే తరిమికొడతాం' అని చైనా అన్నప్పుడు భారత్ ఇచ్చిన సమాధానమైతే... అక్సాయ్‌చిన్ అసలు ఇండియాదేనా అనే సందేహాలను ధ్రువీకరించేలా ఉంది. "ఆ నిర్దిష్ట ప్రాంతం భారతదేశంలో ఉందా లేక చైనాలో ఉందా అనే విషయం వివాదాస్పదంగా ఉంది. దానిని వేరుగా పరిష్కరించుకోవాలి" అని భారత్ తన ప్రతిష్ఠను తనే దెబ్బతీసుకునేలా మాట్లాడింది. ఇప్పుడిక తూర్పు సరిహద్దుకు వద్దాం. 1914 నాటి సిమ్లా ఒప్పందంలో భాగంగా టిబెట్–బ్రిటిష్ ఇండియాల మధ్య ఏర్పరచిన మెక్‌మహాన్ విభజన రేఖ ఒక్కటే అక్కడి భూభాగం తనది అని భారత్ చెప్పుకోడానికి ఆధారం. అయితే సిమ్లా ఒప్పందంలో చైనా భాగ స్వామి కాదు కనుక అక్కడి సరిహద్దు ప్రాంతంపై భారత్ హక్కును చైనా గుర్తించలేదు. ఆ సంగతి నెహ్రూకు తెలుసు. 1935లో మెక్ మహానే స్వయంగా 1914 నాటి విభజన రేఖను ప్రశ్నించారు! ఆ రేఖను ఆయన "టిబెట్–భారత్‌ల మధ్య ఒక మాటగా కుదిరిన సరిహ ద్దుల విభజన మాత్రమే"నని అన్నారు. ఆ మాటను ఉదహరిస్తూ... "దీనర్థం.. సర్వేలు లేకుండా, హద్దు రాళ్లు లేకుండా మ్యాపులో మెక్ మహాన్ రేఖను గీశారని..." అని భాసిన్ రాశారు. "సర్వే జరగాలి. హద్దుల్ని గుర్తించాలి. నిర్ణయించాలి" అంటారు భాసిన్. ఇక్కడ నాలుగు వాస్తవాలు ముఖ్యమైనవి. మొదటిది.. బ్రిటిషర్లు ఆ కాలపు ఉత్తర, తూర్పు సరిహద్దుల మధ్య ఉన్న మొత్తం భూభా గాన్ని గానీ, మెక్‌మహాన్ గీతకు ఇరువైపుల ఉన్న ప్రదేశాన్ని గానీ ఏనాడూ ఆక్రమించుకోలేదు. రెండు.. మెక్‌మహాన్ చెప్పిన ప్రకారం తవాంగ్.. ఇండియాలో భాగమే అయినప్పటికీ అది టిబెట్ ఆక్రమణ లోనే ఉంది. మూడు.. భారత్ భూభాగంగా ఉన్న వివాద రహిత టిబెట్ ప్రాంతాలను తిరిగి టిబెట్‌లోకి సర్దుబాటు చేస్తూ విభజన రేఖను గీయవలసిందిగా టిబెట్ మెక్‌మహాన్‌ను కోరింది. నాలుగు.. అలా విభజించేందుకు బ్రిటన్ సుముఖతను వ్యక్తం చేసింది. దీనిని బట్టి మెక్‌మహాన్ రేఖ పరమ ప్రామాణికమైనది కాదని తెలియడం లేదా? నిజానికి 1951 వరకు తవాంగ్ టిబెట్ చేతుల్లోనే ఉంది. టిబెట్ చైనా నియంత్రణలోకి వెళ్లడం మొదలయ్యాక ఇండియానే తవాంగ్‌ని ఆక్రమించింది. ఎందుకంటే తవాంగ్, టిబెట్‌తో ఉంటే కనుక అప్పు డది టిబెట్‌తో పాటుగా చైనా అధీనంలోకి వెళుతుంది. "పర్యవసా నంగా భారత్ సరిహద్దు అస్సాంలోని మైదాన ప్రాంతాల వరకు కుదించుకుపోతుంది" అంటారు భాసిన్. చివరిగా భాసిన్ ముగింపు ఇది: సరిహద్దుల అంశాన్ని నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తేలిగ్గా తీసుకున్నారు. మ్యాపులో ఉన్నా, లేకున్నా భారత్ సరిహద్దు భూభాగాలు భారత్‌వే అనే నెహ్రూ మంకుపట్టు దేశానికీ, ఆయనకూ వినాశకరంగా పరిణమించిందన్నది రుజువైంది... అని! పుస్తకంలోని ఈ విషయాలన్నీ కలవరపరిచేవీ, భారత్ వాదనలోని కొలబద్ధతలను ప్రశ్నించడానికి అర్హమైనవీ. భాసిన్ తప్పయితే కనుక అతడిని నిలదీయాలి. తప్పు కాకుంటే కనుక అతడు ఎత్తి చూపిన వాస్తవాలను మనం అంగీకరించాలి.

# రైతుకు సిరులు... ఒంటికి సత్తువ!



ప్రపంచీకరణలో గ్రామీణ ఉపాధులు పోయాయి. ఐతే అతివృష్టి, లేకుంటే అనావృష్టి. వర్షపు నీరు సముద్రం పాలవుతోంది. భూగర్భ జల వనరులు పాతాళానికి దిగాయి. పంటలకు నీరుండదు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో పండే చిరుధాన్యాల పంటలే రైతుకు మేలు. జొన్న, రాగి, కొర్ర, సజ్జ (సొద్ద), సామ, అరికె, వరిగె, ఊద, ఓట్లు, బార్లీ వంటివి చిరుధాన్యాలుగా వ్యవహరిస్తారు. 1960ల్లో, మన దేశంలో ఒక మనిషి ఏడాదికి సగటున 32.9 కిలోల చిరుధాన్యాలను తినేవాడు. 2010 నాటికి వీటి వాడకం 4.2 కిలోలకు.... అంటే 87%కి పడి పోయింది. 'పెరిగిన ఆదాయాలు, పట్టణీకరణ వలన గోదుమ ఉపయోగం పెరిగింది. దీన్ని శ్రేష్ఠమైన తిండి అనుకుంటున్నారు. చిరుధాన్యాల వాడకం తగ్గింది. వీటిని నాసిరకం తిండిగా భావిస్తున్నారు' అని 2014లో 'అనువర్తిత ఆర్థిక పరిశోధన జాతీయ మండలి' తెలిపింది. 1960వ దశకం మధ్యలో ఒక పట్టణవాసి సగటున సంవత్సరానికి 27 కిలోల గోదుమలు తినేవాడు. ఇది 2010లో రెట్టింపయింది. కొన్ని దశాబ్దాల నుండి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గోదుమ, బియ్యానికి రాయితీ లిస్తున్నది. అందువలన ప్రజల్లో ప్రత్యేకించి పట్టణ జనాభాలో వీటి ఉపయోగం పెరిగింది. చిరుధాన్యాల వాడకం తగ్గింది. '2013%–ఆహార భద్రతా చట్టం' చేయక ముందు గోదుమలు, బియ్యాన్ని మాత్రమే ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో చేర్చింది. ఫలితంగా ముతక ధాన్యాల వినియోగం పడిపోయిందని ప్రభుత్వేతర సంస్థ 'ధన్' నాయకుడు మునియప్పన్ కార్తికేయన్ అన్నారు. 1956 నుండి చిరుధాన్యాల పంట విస్తీర్ణం తగ్గింది. సజ్జ 23%, రాగి 49%, జొన్న 64%, ఇతర ధాన్యాల సాగునేల 85% తగ్గింది. ఈ విస్తీర్ణం ఇంకా తగ్గితే దేశం చిరుధాన్య పంటలను కోల్పోతుంది. చిరుధాన్యాలు తక్కువ నీటితో అధిక ఉష్ణోగ్రతలు గల గరుగు, పొడి నేలల్లో, కరువు ప్రదేశాల్లో పండుతాయి. వీటి ఉత్పత్తి ఖర్చు తక్కువ. దిగుబడి ఎక్కువ. విత్తనాల పేటెంటు, బహుళ జాతి సంస్థల గొడవలు లేవు. ముందు ఏడాది గింజలను మరుసటి సంవత్సరం విత్తనాలుగా వాడవచ్చు. మెరుగుపర్చబడిన చిరుధాన్యాల విత్తనాలు రోగనిరోధక శక్తిని పెంచుకొని ఉత్పత్తిని బాగా పెంచాయి. 2013లో ప్రపంచంలో చిరుధాన్యాల ఉత్పత్తిలో 1,09,10,000 టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది. వరికి కావలసిన నీటిలో 28% నీరే వీటికి సరిపోతుంది. ప్రస్తుత కరువుకే కాక పెరగబోయే భవిష్యత్తు కరువులకు కూడా ఇవి పరిష్కారమవుతాయి. ఈ పంటలతో మనకు తిండి గింజలు, పశువులకు మేత లభిస్తాయి. వీటిలో ఆమ్ల శాతం తక్కువ. పీచు శాతం, పోషక విలువలు ఎక్కువ. ఊదల్లో గోదుమల కంటే 531%, బియ్యం కంటే 1,033% ఇనుము ఎక్కువ. సజ్జల్లో గోదుమల కంటే 314%, బియ్యం కంటే 611% ఇనుము ఎక్కువ. సామలలో గోదుమల కంటే 265%, బియ్యం కంటే 516% ఇనుము ఎక్కువ. సామలలో గోదుమల కంటే 839%, బియ్యం కంటే 3,440% సున్నం ఎక్కువ. బియ్యంలో కంటే సజ్జలు, గోదుమల్లో 4 రెట్లు సున్నం ఎక్కువ. ఊదల్లో గోదుమల కంటే 313%, బియ్యం కంటే 783% ఖనిజ లవణాలు ఎక్కువ. కొర్రల్లో గోదుమల కంటే 220%, బియ్యం కంటే 550% ఖనిజ లవణాలు ఎక్కువ. గోదుమలు, బియ్యం కంటే చిరుధాన్యాలలో పోషక పదార్థాలు, నత్రజని అధికం. కేవలం బియ్యం తిన్న ఆడపిల్లల కంటే 60% జొన్నలు, 40% బియ్యం తిన్న ఆడపిల్లల ఎదుగుదల రేటు ఎక్కువని హైదరాబాదు 'భారతీయ చిరుధాన్యాల పరిశోధక సంస్థ', 'జాతీయ పోషకాహార సంస్థ' 2015 ఏడాది అధ్యయనాల్లో తెలిపాయి. ఇతర పంటలతో పోల్చితే చిరుధాన్యాల పంటలు పర్యావరణానికి తక్కువ హానికరం. ఈ పరిస్థితుల్లో ఈ పంటలు ఉపయోగకరం. చిరుధాన్యాల పునరుద్ధరణ పోషకాహార లోపాన్ని పరిష్కరిస్తుంది. రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది. అందుకే పలు ప్రయోజనాల చిరు ధాన్యాలను పండిద్దాం. వ్యవసాయాన్ని గిట్టుబాటు చేసుకుందాం.

# ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తా: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



బోనకల్, ఏప్రిల్11 ప్రజా పాలన ప్రతినిధి: మధిర శాసన సభ్యులు, ప్రతిపక్ష నాయకుడు భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్ర సోమవారం బోనకల్ గ్రామంలోకి ప్రవేశించడంతో మండల ప్రజలు తమ అభిమాన నేత భట్టి విక్రమార్కకు బంతిపూల వర్షం తో, డప్పు, కొలాటం ఆడుతూ ఘనంగ స్వాగతం పలికారు. ఈ పాదయాత్రకు సీపీఎం,సీపీఐ నాయకులు పాల్గొని సంఘీభవాన్ని తెలిపారు. బోనకల్ , రావినూతల, గార్లపాడు, రామాపురం మీదుగా కొనసాగిన పాదయాత్రకు ప్రజలు దారి పొడవున ప్రజలు ఆదరిస్తూ అభిమాన నేతకు బ్రహ్మరథం పట్టారు. భట్టి విక్రమార్క ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ పాదయాత్రకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటను కొనాల్సింది పోయి వారే ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని, కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు తెలంగాణ గల్లీలో ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. 75 ఏళ్ల భారతదేశ స్వాతంత్ర చరిత్ర లో అధికారంలో ఉన్న పాలకులు ధర్నాలు చేయడం ఇంతవరకు చూడలేదని వారిపై మండి పడ్డారు. వరి ధాన్యం కొనుగోలు చేయాల్సిన బాధ్యతను విస్మరించి కొనుగోలు చేయడం తమతో కాదని చేతులెత్తేసిన టిఆర్ఎస్ ,బిజెపి ప్రభుత్వాలు పాలకులు గా ఉండటం దౌర్భాగ్యం అని వారిపై విరుచుకు పడ్డారు. రాష్ట్రం,దేశంలో పెరుగుతున్న ధరలతో సామాన్యులు సైతం బ్రతికే పరిస్థితి లేదని, ఒక వైపు రాష్ట్ర రైతాంగం గులాభి పురుగుతో తీవ్ర సంక్షోభంలో ఉంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తోందని,అలాగే దేశంలో పెట్రోల్ ,డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుకుంటూపోతు సంస్థలను ప్రైవేట్ పరం చేస్తు ఊలుకుపలుకు లేక మొద్దు నిద్రలో ఉన్నదని, ప్రజా సమస్యలనూ గాలికొదిలేసిన గులాబీ రంగు పురుగు,తామర పురుగులను రాష్ట్ర దేశ సరిహద్దుల వరకు తరిమివేయాలని తెరాస, బిజేపీలపై నిప్పులు చెరిగారు. ప్రజలు సభలో నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర చేస్తుంటే ప్రజలు ఇల్లులేని వారు, వృద్ధాప్య , వికలాంగు, వితంతు పెన్షన్లు రానీ వారు వినతి పత్రం రూపంలో ప్రజా నాయకుడు భట్టికి అందజేశారు. పరోక్షంగా టీఆర్ఎస్, బిజెపి నాయకులకు చురకలు అంటించారు. ఈ పాదయాత్ర రాజకీయం చేయడానికి కాదని, సామాన్య ప్రజల సమస్యలనూ తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం చేస్తున్న యాత్రే ఈ పీపుల్స్ మార్చ్ అన్నారు. ఒక వైపు రాష్ట్రంలో మద్యం, పెట్రోల్, డీజిల్, మందుకట్టలు నిత్యావసర, విద్యుత్ ధరలు పది రెట్లు పెంచి వారి వద్దనుంచి వేల రూపాయలను స్వాహాచేస్తూ,మరో వైపు పథకాల అమలు చేస్తున్నమంటు తప్పుడు లెక్కలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని కేసిఆర్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలు ప్రభుత్వంతో కొట్లాడి అమలు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ యాత్ర కేవలం మధిర నియోజకవర్గం వరకే కాదని,రాష్ట్ర వ్యాప్తంగా చేస్తూ తెరాస ప్రభుత్వ నిరంకుశత్వానికి చరమ గీతం పాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మరీదు శ్రీను, భానోత్ శ్రీనివాస రావు, భానోత్ వెంకటేశ్వర్లు, భూక్యా బాలకృష్ణ, గుగూలోతు చందు, బానోతు గోపి, బోడా యోగి, డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్,జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు,మధిర నియోజకర్గ నాయకులు ఉమ్మినేని రమేష్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యావాల రవికుమార్, చోప్పకట్లపాలెం సర్పంచ్ సుబ్బారావు,చిరునోముల సర్పంచ్ ములకారపు రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా భద్రు నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వేలాద్రీ, కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,శాఖా అధ్యక్షులు యూత్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పలు విద్యాలయాలను సందర్శించిన తెలంగాణా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ తిరుమల్ రెడ్డి



పాలేరు ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ తిరుమల్ రెడ్డి, కూసుమంచి మండలం లోని నాయకన్ గూడెం, పాలేరు మరియు కూసుమంచి గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో నాయకన్ గూడెం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రము మరియు చౌకధరల దుకాణం సందర్శించి , మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో మాట్లాడారు. తదుపరి చౌకధరల దుకాణం సందర్శించి నిల్వలు పరిశీలించి లబ్ధిదారులతో ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రంలో బాలలు, బాలింతలు మరియు గర్భిణులతో మాట్లాడారు. తదుపరి పాలేరు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. చివరగా కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన వారితో వైద్యులు మరియు సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా సిబ్బందికి విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ, డిఇఓ, డిఎమ్ %ద% హెచ్ఓ, ఎంపీడీవో, ఆయా గ్రామాల సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం లో ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి ర్యాలీగా వెల్లి ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి జరిగింది అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఎంపీడీవో ఛాంబర్ ముందు బైఠాయింపు జరిగింది వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు అనంతరం ఎంపీడీఓ గార్లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం కార్యక్రమం ముగించడం జరిగింది. అంత కన్నా ముందు సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 195 వ జయంతి ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కూలీలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి ప్రసాద్ పాల్గొన్నారు ఈసందర్భంగా ప్రసాద్ గారు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు %ఎ% జగన్ పి అంజయ్య గార్లు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సి హెచ్ సత్యం. నాయకులు ఎం జంగయ్య శోభ పర్వతాలు జంగమ్మ సాయిలు రుపేందర్ ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మహాధర్నాలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి మేయర్లు కార్పొరేటర్లు నాయకులు



మేడిపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రైతులకు అండగా వరిధాన్యం కేంద్రమే కొనాలని ఢిల్లీలో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొన్నకార్మికశాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు దొంతరబోయిన మహేశ్వరి కృప సాగర్, బొమ్మక్ సుగుణ బాలయ్య, సుమన్ నాయక్, చీరాల నరసింహ, కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్, కాటేపల్లి లత రామచంద్రారెడ్డి, మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి, బంగారం శ్రీదేవి శ్రీధర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రాహ్మణ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్య ప్రాధాన్యత కొరకు పోరాడిన జ్యోతిబాపూలే

### బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్




వికారాబాద్ బ్యూరో 11 ఏప్రిల్ ప్రజా పాలన : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిబా పూలే అందరికి ఆదర్శప్రాయుడని, అయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. సోమవారం మహాత్మా జ్యోతిబా పూలే 196 వ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక డి పి ఆర్ సి భవనములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని అయన మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని , ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని , వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మాపూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే మహాత్మాపూలే ఆలోచన విధానాన్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యా వంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు సావిత్రి బాయిచే విద్య నేర్పించారని, చరిత్రలో సావిత్రి బాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి పోయారని తెలిపారు. విద్య కొసం మొట్టమొదటి పాఠశాల నెలకొల్పి తన భార్యకు ఉపాధ్యాయురాలిగా నియమించారన్నారు. ఆతరువాత ఎన్నో పాఠశాలలు నెలకొల్పినారని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పునరంకితం కావలసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూలే ఆశయ సాధనకు వెనుకబడిన తరగతుల విద్యార్థుల కొసం 240 గురుకులాలను స్థాపించడం జరిగిందని తెలియజేసినారు. జిల్లాలోని వికారాబాద్ తాండూర్ లలో బీసీ విద్యార్థుల కొసం స్టడీ సర్కిల్స్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ, జ్యోతిబా పూలే మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేసారని, బాబు జగజీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్ జ్యోతిబా పూలే లాంటి మహనీయుల ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకొని వారిని గుర్తు చేసుకుంటూ, వారు చూపిన బాటలో ముందుకు సాగాలన్నారు. ఆడ పిల్లలు అందరు బాగా చదివి అభివృద్ధి చెందాలని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా వివక్ష ఉంటే ధైర్యంగా ముందుకు సాగాలని, అసమానతలు లేని సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. అంతకు ముందు జ్యోతిబా పూలే చిత్రపటానికి బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జిల్లా కలెక్టర్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, ఎంపీపీ చంద్రకళ, సంగీతపు రాజలింగం, బీసీ సంగం అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, పెండ్యాల అనంతయ్య, తిమ్మని శంకర్, భూమనోళ్ళ కృష్ణ, బీసీ సంగం సభ్యులతో పాటు బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, యస్సి సంక్షేమ శాఖ అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ, వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉత్పత్తిని సాదించిన మందమర్రి ఏరియా జియం ను సన్మానించిన జర్నలిష్టులు




మందమర్రి ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినది: మందమర్రి ఏరియా జియం, సింగరేణి లో ఏరియా చరిత్రలోనే మొట్టమొదటి సారిగా 2021 -2022 ఆర్థిక సంవత్సరానికి గాను 91 శాతం ఉత్పత్తిని సాదించారు. ఈ సందర్భంగా జియం చాంబర్లో జియం చింతల శ్రీనివాస్ ను మందమర్రి ప్రస్ క్లబ్ సభ్యులు అందరూ కలిసి మందమర్రి ఏరియాలో బొగ్గు ఉత్పత్తిని సాదించడంలో ఆయన కృషిని ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా జర్నలిష్టులు శ్రీనివాస్ ను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేసారు. ఈ సందర్భంగా ప్రస్ క్లబ్ అధ్యక్ష్యుడు చందర్ మాట్లాడుతూ యాజమాన్యం చేపట్టే ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలకు జర్నలిష్టులు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఏరియాలోని ఉద్యోగుల అధికారుల సమిష్టి కృషి వల్లే ఏరియా రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తిని సాధించి సింగరేణిలో ఓ ప్రత్యేక గుర్తింపును పొందడం గొప్ప విషేషమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా నిర్దేసించిన ఉత్పత్తి లక్ష్యాలను అనుకున్న దానికంటే ముందే సాధించాలని ఆకాంక్షించారు. ఏరియా రథశారధి జియం నేతృత్వంలో మందమర్రి అన్ని రంగాలలో మరింత ప్రగతి సాధించాలని తెలిపారు. మందమర్రి లో గృహాలు లేనటువంటి జర్నలిష్టులకు సింగరేణి క్వార్టర్లు అద్దె ప్రతిపదికన ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఒ టు జియం గోపాల్ సింగ్ పియం వరప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్ష్యుడు జక్కారెడ్డి ఐఈడి రాజన్న క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భవన్ల శ్రీనివాస్, ఎం సంజీవ్ ప్రధాన కార్యదర్శి ఎండి సలాఉద్దీన్, ట్రెజరర్ ఎం వి చారి సభ్యులు బొడ్డు మల్లేష్, సంతోష్ చారి, సంపత్ అనిల్, కుర్ర శ్రీనివాస్, రాజు, సిటి కేబుల్ శ్రీనివాస్, సారంగం, పిల్లి శ్రీనివాస్, దుడ్డె తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మంకెన కృష్ణయ్యకు పూలమాలవేసి నివాళులు అర్పించిన తుమ్మల నాగేశ్వరరావు..



పాలేరు ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో నిన్న అనారోగ్యంతో మృతి చెందిన మంకెన కృష్ణయ్య,ను మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఈరోజు చెన్నారం గ్రామం సందర్శించి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుమారులు మంకెన రామకృష్ణ, మంకెన వెంకటేశ్వరరావు,లను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని కృష్ణయ్య, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నుపూసల సీతారాములు, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, వేగినాటి లక్ష్మీనరసయ్య, తదితరులు తుమ్మల వెంట పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న చైర్మన్ ప్రదీప్ రెడ్డి..

### విద్యా వాలంటీర్ కు వేతనం అందజేత..



తల్లాడ ఏప్రిల్ 11 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి తన ఉదాహరణను చాటుకున్నారు. గ్రామంలో విద్యా వాలంటీర్ గా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న నాగమణికి రెండు నెలల వేతనం సోమవారం అందించారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో ఈ విషయాన్ని ప్రదీప్ రెడ్డికి సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన ఆయన విద్యా వాలంటీర్ ను నియమించి ఆమెకు ఈ వేతనాన్ని అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు, ఉపాధ్యాయులు సురేష్, ఎస్ఎంసి చైర్మన్ అయిలూరి సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

## ఢిల్లీలో టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిరసన దీక్షలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వ వివక్షను దేశం మొత్తానికి తెలిసేలా, దేశం మొత్తం ధాన్య సేకరణ విధానం ఒకేలా ఉండాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో మహా ధర్నాను నిర్వహించారు. ఒక దేశం ఒకటే ధాన్య సేకరణ విధానం ఉండాలంటూ తెలంగాణ రైతుల పక్షాన ఢిల్లీలో టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చేపట్టిన నిరసన దీక్షలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సైదులు నాయక్..



కొణిజర్ల, ఏప్రిల్ 11 (ప్రజాపాలన న్యూస్): కొణిజర్ల మండలంలోని గుబ్బగుర్తి గ్రామానికి చెందిన విద్యుత్ లైన్ మెన్ వాకా రవి, దివ్య కూతురు స్నిగ్ధి అన్నప్రాసన్న వేడుక సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బాదావత్ సైదులు నాయక్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు తిలక్, రఘోత్తమరెడ్డి, నాయకులు గుగులోతు బాలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 195 వ జయంతి



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 11:కోడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే 195 వ జయంతి నీ కొడంగల్ తాలూకా బీసీ సంఘం మరియు కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు కొడంగల్ తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు భీమరాజు కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యు. రమేష్ బాబు .సీఐటీయూ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు లింగంపల్లి సర్పంచ్ కాశ అప్ప చిన్న నందిగామ సర్పంచు సాయిలు ఫోటో స్టూడియో రవి జి అశోక్ నరసింహులు%బ%.యేసు చంద్రప్ప వెంకటేష్ మేస్త్రి శ్రీను తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవస్థానం, శివాలయం దాతల సహకారంతో అన్నదానం



మధిర ఏప్రిల్ 11 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు రెండవ కాశీగా పిలవబడుతూ మృత్యుంజయ దేవాలయంలో దాతల సహకారంతో ప్రతి సోమ వారం శివాలయం నందు అన్న దానం జరుగును అన్నప్రసాద వితరణ చేసినారు తాత చావా రాజేశ్వరి కుమారుడు శ్రీధర్ చీమకుర్తి కృష్ణ ధర్మపత్ని నిర్మల ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటూ శివాలయం లో అన్నదాన చేయటంవల్ల స్వామి కృప దీవెనలు ఉ ంటాయని అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్న దానం చేయడం వల్ల స్వామివారి కృప ఉంటాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో,ధర్మ కర్తలు, దాతలు, భక్తులు మైనీడి జగన్ మోహన్ రావు, దేవస్థానం సిబ్బంది రాధా, పూజారులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ టీఆర్ఎస్ మహాధర్నాలో పాల్గొన్న పీర్జాదిగూడ మేయర్లు కార్పొరేటర్లు నాయకులు



మేడిపల్లి, ఏప్రిల్ 11 ( ప్రజా పాలన ప్రతినిధి) :తెలంగాణ వరి ధాన్యం మొత్తం కేంద్ర ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలోని తెలంగాణ భవన్లో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహాధర్నా నిర్వహించారు. ఈ నిరసన దీక్షలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, మద్ది యుగంధర్ రెడ్డి,కౌడే పోచయ్య, అనంత రెడ్డి, హరీ శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బచ్చే రాజు, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, బందారి రవీందర్, బొడిగె కృష్ణ, అల్వాల్ దేవేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


# యాసంగి వడ్లను కేంద్రం కొనుగోలు చేయాలి

**టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 11 ఏప్రిల్ ప్రజా పాలన : రైతు సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బంగారు తెలంగాణకు రైతు వెన్నెముకగా నిలుస్తాడని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో రైతు దీక్షలో భాగంగా తెలంగాణ రాష్ట్రం యాసంగి వడ్లు కొనుగోలు చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్రం మెడలు వంచి వడ్లు కొనుగోలు చేసేలా కృషి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. సిఎం కేసీఆర్ పిలుపు మేరకు ఢిల్లీలో ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి తెరాస పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి వికారాబాద్, తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్స్ మంజుల రమేష్, స్వప్న పరిమల్, ఏఎంసి ఛైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ లో పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ నాయకులు



బోనకల్, ఏప్రిల్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మధిర శాసనసభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఏప్రిల్ 11 న సోమవారం రోజున బోనకల్ మండల కేంద్రంలో ప్రవేశించి స్థానిక సాయిబాబా, దుర్గామాత ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కొనసాగించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పాదయాత్రకు ప్రతి గ్రామం, ప్రతి వార్డ్ నుంచి కుటుంబ సమేతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, సానుభూతిపరులు, వివిధ రాజకీయ అనుబంధ పార్టీల నాయకులూ సంఘీభావం తెలిపేందుకు అధిక సంఖ్యలో పాల్గొని భట్టి చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అలాగే గ్రామాల్లో రైతులు, కార్మికులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్లు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వర్ణ వివక్షను రూపుమాపడం కొరకు అహర్నిశలు కృషి

**జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్**



వికారాబాద్ బ్యూరో 11 ఏప్రిల్ ప్రజా పాలన : వర్ణ వివక్షను రూపుమాపడం కొరకు జ్యోతిబాపూలే అహర్నిశలు కృషి చేశారని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ కొనియాడారు. సోమవారం మహాత్మా జ్యోతిబా పూలే 196 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని , వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మాపూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే మహాత్మాపూలే ఆలోచన విధానాన్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యా వంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు సావిత్రి బాయిచే విద్య నేర్పించారని, చరిత్రలో సావిత్రి బాయి మొట్టమొదటి మహిళా ఉ పాధ్యాయురాలిగా నిలిచి పోయారని తెలిపారు.

# ధరణి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 11 ఏప్రిల్ ప్రజా పాలన : ధరణి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 128 మంది నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షున్నం గాపరిశీలించి వారం లోపు పరిష్కరించాలని తెలిపారు. మండల స్థాయిలో రెవెన్యూ సంబంధించిన సమస్యలు పెండింగ్ లో లేకుండా పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికై రెవెన్యూ డివిజన్ అధికారులు మండల స్థాయిలో అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్యల పురోగతిపై డివిజన్ల వారీగా సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రతి సోమవారం తాండూరు డివిజన్ అదేవిధంగా మంగళవారం వికారాబాద్ డివిజన్ కు సంబంధించి సమస్యల సత్వర పరిష్కారానికై సమీక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

తాండూరు రెవెన్యూ డివిజన్ :

సమస్యల పరిష్కారానికై ఏప్రిల్ 12 పెద్దముల్, 13 దౌల్తాబాద్ , 16 తాండూర్, 19 బషీరాబాద్, 20 కొడంగల్ , 21 బొమ్మరాస్ పేట్, 22 యాలాల్ మండలాల్లో తాండూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షణలో సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా లివికారాబాద్ డివిజన్‌లి లో 12న పూడూరు, 13 పరిగి, 16 మోమిన్ పేట్, 19 నవాబ్ పేట్, 20 దోమ, 21 కోట్ పల్లి, 22 కుల్కచర్ల , 23 చౌడాపూర్, 26 ధారూర్ , 27 మర్పల్లి , 28 వికారాబాద్ మండలాలలో వికారాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వికారాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి విజయ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రామిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి హరిత, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## భానుప్రసాద్ మనమడు అన్నప్రసన వేడుకలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు..



పాలేరు ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో పాత కొత్తూరు గ్రామంలో కర్నాటి భాను ప్రసాద్, మనుమడు అన్నప్రాసన వేడుకలో పాల్గొని పాల్గొన్నారు చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వెన్నుపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, తమ్మినేని కృష్ణయ్య,నెల్లూరి భద్రయ్య, వెగినాటి లక్ష్మనర్సయ్య, కొమ్మూరి నరేష్,గెల్లా జగన్ మోహన్ రావు, కడియాల శ్రీనివాసరావు, ఎడవల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంచాల మండలం కొర్రవాని తండా కు చెందిన కొర్ర లక్ష్మి %ష%/గంస్య కు 51000/- యాభై ఒక వెయ్యి రూపాయల చెక్కు ను అందజేసిన మంచాల జడ్పిటిసి మరి నిత్య నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ జయమ్మ మల్లేష్ ముదిరాజ్,సర్పంచ్ పద్మ శ్రీదర్ నాయక్, మాజీ సర్పంచులు మోతీ రామ్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు జంగయ్య గౌడ్, రాజు నాయక్, సత్తయ్య లబ్ధిదారుడు ఉ న్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



మేడిపల్లి, ఏప్రిల్11 (ప్రజాపాలన ప్రతినిధి) : మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతిని పురస్కరించుకొని రామంతాపూర్ ప్రధాన రహదారిలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమసమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త, సామాజిక దార్శనికుడు, దేశానికి పూలే అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమ శేఖర్ గౌడ్, రఘుపతి గౌడ్, రేవు నరసింహ, తాళ్ల బాలకృష్ణ, వేముల వెంకట్ రెడ్డి,చిలక రాజు కరుణాకర్, నరసింహ రెడ్డి, జగదీష్ ,మహేందర్, వేముల కొండ వెంకన్న గౌడ్, సంకూరీ కుమారస్వామి, నారాయణ దాసు, చింతకింది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 195వ జయంతి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మహాత్మ జ్యోతిరావు పూలే 195 జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళు లు అర్పిస్తున్న ఈర్లపల్లి వెంకట్ రెడ్డి నర్సింహా రెడ్డి కంబాల పల్లి భాషియా నర్కుడు యాదగిరి అంబేద్కర్ సంగం శేరిగూడ అంబేద్కర్ సంగం అధ్యక్షులు కంబాలపల్లి సురేందర్ ఆధవర్యంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన టి పి సి సి కార్యదర్శి కొత్త కుర్మా శివ కుమార్ మరియు దెంది రవీందర్ రెడ్డి ఈ రవి గౌడ గరు వడ్డీ సైదులు పాలే శివ తదితరులు పాల్గొన్నారు

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి దాతల సహకారం



మధిర ఏప్రిల్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం నాడు దాతల సహకారంతో. పుల్ల ఖండం చంద్రశేఖర్ పద్మావతి కుమారులు సందీప్ కుమార్,శ్రీరామ్, కుమార్తె సుధా అల్లుడు విజయ్ కుమార్ సహకారంతో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకులు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పులఖండం చంద్రశేఖర్ మాట్లాడుతూ వృద్ధులకు మతిస్థిమితం లేని వారికి ఎంతగానో సేవలు చేస్తున్న ఆర్కే ఫౌండేషన్ వారి సేవ ఎనలేనిది అంటూ ప్రశంసించారుఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు కొల్లు శ్రీనివాస్ కోన మధు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం. దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్ కె పాల్గొన్నారు..

## హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ..



తల్లాడ, ఏప్రిల్ 11 ( ప్రజాపాలన న్యూస్ ): తల్లాడ కు చెందిన తుపాకులు రాఘవ (లారీడ్రైవర్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మదర్ తెరిస్సా హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్వాహకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారు బ్రహ్మం, వెచ్చా నరసింహారావు, షేక్ నజీర్, షేక్ షఫీ, ఎస్ కే జానీ, కొత్తూరు ఫణి తదితరులు ఉన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## సామాజిక కార్యకర్త

పన్నెండో తరగతి పరీక్షలైపోయి స్కూలు వదిలేశాక ఒక కొత్త వాతావరణం. రెండువేలమంది విద్యార్థులతో సందడిగా ఉండే స్కూలు వాతావరణం నుండి బయటకు విసిరేసినట్టు అనిపించేది. ఆర్ఎస్ఎస్ శాఖకు పిల్లలను, మిత్రులను సమీకరించడం ద్వారా ఆ లోటు పూరించుకున్నట్టు అయింది.

ఒక సామాజిక కార్యకర్తగా ఆర్ఎస్ఎస్ శాఖ ముఖ్య శిక్షక్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించి ప్రతిరోజు నడిపేవాడిని. అప్పుడప్పుడు ధరూర్ క్యాంపులో శాఖను నిర్వహించేవాళ్ళం. కప్పల దామోదర్, లింగంపేట లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, ఆర్. గంగాధర్ ఆర్ఎస్ఎస్ శాఖకు క్రమం తప్పకుండా వచ్చేవారు. తర్వాత కాలంలో వారు జీవితమంతా ఆర్ఎస్ఎస్ భావాలతో ప్రచారం చేస్తూ జీవించారు.

ఉదయం నిర్వహించే ఆర్ఎస్ఎస్ శాఖలో పెద్దవాళ్ళు వచ్చేవాళ్ళు. కర్రసాము నేర్పేది. ఠాకూర్ బీడీ కంపెనీ మేనేజర్ గంగారామ్, మా పెద్దన్న లింబగిరి అన్న లాంటివాళ్ళు ఉదయం శాఖలో వ్యాయామం చేసేవాళ్ళు.

వేసవి సెలవులు కావడంతో మా ఇండ్లల్లో కిరాయికి ఉన్న మిత్రులు, సహ విద్యార్థులు వాళ్ళ వాళ్ళ ఊర్లకు వెళ్లిపోయారు. పాసైనా, ఫెయిలైనా ఏదో ఒక ఉద్యోగం దొరికించుకోవాలని కొందరు ధరూర్ క్యాంపులో టెంపరరీ మేస్త్రీగా చేరారు. అప్పుడు పోచంపాడు ప్రాజెక్టు (తర్వాత శ్రీరాంసాగర్ ప్రాజెక్టుగా మర్రి చెన్నారెడ్డి పేరు మార్చారు) మెయిన్ కెనాల్ తవ్వకం వేగంగా సాగుతుండేది. పోచంపాడు తర్వాత అతిపెద్ద క్యాంపు కార్యాలయం జగిత్యాలలో ఉండేది. వందలాది మంది పాలమూరు లేబరు, క్యాంపు ఉద్యోగులతో జగిత్యాల ఒక కొత్త వాతావరణం రూపొందుతున్న కాలం అది. ఈ పరిణామాలను మా పెద్దత్త కొడుకు బూస గంగారాంగారి షష్ఠిపూర్తి సంచికలో వివరించాను.

నేను ఆరెస్సెస్ శాఖ నడుపుతున్నప్పుడు తూనికలు, కొలతల శాఖాధికారిగా పని చేస్తున్న గాబ్రియెల్ పరిచయమై బైబిల్‌లోని అనేక కథలు చెప్తుండేవాడు. ఏసుక్రీస్తు మహిమలు వర్ణిస్తుండేవాడు. మత ప్రచారకుడికన్నా ఆకర్షణీయంగా చెప్పేవాడు.

అంబేద్కర్ జీవిత చరిత్రను 1965–67ల్లో ఆరెస్సెస్ పుస్తకాల్లో భాగంగా సంక్షిప్తంగా చదివే అవకాశం కలిగింది. ఉదయం జరిగే శాఖలో 'కరాగ్రే వసతే లక్ష్మి కర మూలేతు గోవిందా ప్రభాతే కరదర్శనం' అనే ప్రభాత గీతంలో మహాత్మా జ్యోతిబా ఫూలే స్మరణ కూడా ఉండేది. అప్పుడు వారి ప్రత్యేకత పెద్దగా తెలియదు. గురు పౌర్ణమి రోజు గురుదక్షిణ సేకరించేవాళ్ళం. వారు ఇవ్వదలచుకున్నది పేరు రాయకుండా కవర్‌లో పెట్టి ఇవ్వాలి. ఇలా స్వంత పేరు గుర్తింపు కొంత వదులుకునే విధానం కొనసాగుతుండేది. రాఖీ పౌర్ణిమ, గురు పౌర్ణిమ, ఉగాది వంటి పండుగలను శాఖా పరంగా నిర్వహిస్తుండేవాళ్ళం. శాఖకు అప్పుడప్పుడు వచ్చే వాళ్ళతోపాటు పరిచయం ఉన్న వారందరితో ఆత్మీయ సంబంధాలు ఉండేవి. 1969–70లో ఆరెస్సెస్ గురూజీ ఎమ్.ఎస్.గోల్వాల్కర్ కరీంనగర్‌లో జరిగిన రెండు రోజుల సభలకు హాజరయ్యారు. అప్పుడు జరిగిన చింతన బైటక్‌లో అనేక విషయాలను ఆయన తన హాస్య చతురతతో మేళవించి చక్కగా వివరించారు. అదొక గొప్ప అనుభూతిని, అనుభవాన్ని మిగిల్చింది. ఆయన అప్పుడు చెప్పిన హిందూ వారసత్వం, సంస్కృతి నిర్వచనం ఇప్పటికీ మరిచిపోలేను. గురూజీ దీనికి 'కత్తి–పిడి' కథ చెప్పారు. ఒకాయన మంగలిషాపులో గడ్డం గీయించుకుంటూ ఈ కత్తి బాగుందని మెచ్చుకున్నాడట. ఆ మంగలి ఇది 60ఏళ్ళ నాటి కత్తి, మా తాత కాలం నుంచి వాడుతున్న కత్తి అందుకే ఇంత బాగుందన్నాడట. పిడి చూస్తే కొత్తగా ఉందని అడిగితే ఆర్నెళ్ళ కింద కొత్త పిడి వేయించిన అన్నాడట. కత్తి వైపు చూసి ఇది కూడా బాగా అరిగినట్టు లేదే అని అంటే రెండేండ్ల కింద కొత్త తునక వేయించిన అన్నాడట. ఇలా కత్తి కొత్తదే, పిడి కొత్తదే. కాని అది 60 ఏళ్ళ కత్తిగా పేరు తెచ్చుకుంది. మన హిందూ సంస్కృతి, వారసత్వం కూడా ఈ కత్తి, పిడి వారసత్వం వంటిదే. అన్నీ కొత్తవే. కానీ వేల సంవత్సరాల నుండి కొనసాగుతున్న వారసత్వం, సంస్కృతి అని ఆపాదించుకొంటాము. పాత వాటికి విలువ ఎక్కువ అని ఇలా చేస్తుంటాము. అంతా కొత్తదే. పాతది మారుతునే ఉంటుంది. కొత్తది వస్తునే ఉంటుంది అని వివరించారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## తెలుగుదేశం కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మధిర ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడుపూలే నాగురువు అని పేర్కొనిన డాక్టర్ బీ ఆర్ అంబెద్కర్ దేశంలో మొట్టమొదటి గా 9ది మందితో బాలికా పాఠశాల ఏర్పాటు చేసిన పూలే 170 ఏళ్ళ క్రితమే కొన్ని వర్గాల ఆధి పత్యాని కి, దూరాచారాలకు, వివక్షతకు, వ్యతిరేకంగా బహుజనులను చైతన్యపరచి సామాజిక మార్పుకు న్యాయానికి పాటు బడిన మేధావి పూలే.అప్పట్లోనే కౌన్సిలర్ గా ఎన్నికయి ప్రజలకు సేవలందించి అనాధ పిల్లలను చేరదీసి ఉన్నత విద్యావంతులను చేసిన మహాత్ముడు పూలే అందుకనే ప్రపంచ మేధావి భారతరాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేత్కర్ పూలేను నాగురువు అని పేర్కొన్నారని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయ పరంగా అభివృద్ధి ,సంక్షేమ పరంగా బడుగులకు బహుజన్లకు పెద్దపీఠ వేశారు ఇది అందరూ ఒప్పుకున్న నిజమేనని రామనాధం అన్నారు అటు తరువాత అదేవిధానాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారు కొనసాగించారని అని రామనాధం అన్నారు. నియోజకవర్గతెలుగుదేశంపార్టీ ఆఫీస్ నందు జ్యోతిరావు పూలే 196వ జయంతి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన,నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లిడాక్టర్లి లివాసిరెడ్డి రామనాథంలి గారు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంకా రామనాధం మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, రచయిత అని, బడుగు బలహీన వర్గాలకు, మహిళల విద్యకు, వితంతువుల అభ్యున్నతికి పాటు పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి, మధిర రూరల్ మండల అధ్యక్షులు మార్నిడి పుల్లారావు, వార్డ్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, నాగులవంచ శ్రీనివాసరావు, గూడెల్లి నాగయ్య, సీనియర్ నాయకులు వేమా వెంకటేశ్వర చిరపంగిఆశీర్వాదం, తెలుగు యువత సభ్యులు, అనువోలు సతీష్ గువ్వా ప్రశాంత్, శ్రీనివాస రావు, సట్టు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## జబ్బులను అశ్రద్ధ చేయొద్దు: డా.శశిధర్



దెందుకూరు మధిర ఏప్రిల్ 11 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో పిహెచ్సి దెందుకూరులో పిహెచ్సి వైద్యులు డా. శశిధర్ ఆధ్వర్యంలో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ సుగర్ బీపీ గుండె జబ్బు క్యాన్సర్ మొదలుగున్న విపై ప్రత్యేక క్యాంపు పెట్టి పిహెచ్సి కి వయో వృద్ధులను పిలిపించి ఆశ లు ద్వారా వచ్చిన వారికీ బీపీ మరియు సుగర్ గుండె జబ్బలు క్యాన్సర్ వున్న వారిని పరీక్షలు చేసి క్రింద స్థాయి పారా మెడికల్ సిబ్బంది ద్వారా వారికీ మందులు నెల వారి మందులు వాడే ఎన్సిడి కార్డు వారికి అందజేసినారు. ఈ సందర్భంగా డా. శశిధర్ మాట్లాడుతూ ప్రభుత్వం విలువైన సుగర్ బీపీ గుండె జబ్బులుకు ఉచితముగా మందులు పిహెచ్సి మధిర లో అందు బాటులో వున్నాయిఅని, అదే విధంగా మీ మీ గ్రామాల్లో ఆయా ఆశ లు ఎఎన్ఎమ్ ల వద్ద షుగర్ బీపీ మందులు అందు బాటులో వున్నాయి అని చెప్పారు. అసాంక్రమిక వ్యా ధులు నోడల్ అధికారి ఆర్ సుబ్బలక్ష్మి పిహెచ్సి పరిధి లో వైద్యులు ద్వారా ఎన్సిడి కేసులు మానిటరింగ్ చేసి ఫాలో అప్ చేస్తున్నారు. పిహెచ్ఎన్ గోలి రమాదేవి షుగర్ బీపీ గుండె జబ్బులు క్యాన్సర్ వున్న వారికీ పిహెచ్సి లో టెలిమెడిసిన్ ద్వారా ట్రీట్మెంట్ సలహాలు ఇప్పిస్తున్నారు. హెల్త్ విజిటర్ కౌసల్య హెచ్ఇఒ సనప గోవింద్ హెచ్ఎస్ లంకా కొండయ్య గ్రామంలో పట్టణాల్లో పారా మెడికల్ సిబ్బంది ద్వారా ఎన్సిడి కార్యక్రమం పై ప్రాప కండ చేయిస్తున్నారు. పిహెచ్సి లో స్టాఫ్ నర్స్ బృందం రజిని సృజనా ఫార్మా సిస్ట్ వీనిలా సుగర్ బీపీ వారికీ పరీక్షలు చేసి వైద్యులు సూచనల మేరకు తగిన మందులు ఇచ్చి పంపు తున్నారు. మండల ప్రజలు అందరికి తెలియజేయునది ఏమనగా షుగర్ పరీక్షలు మందులు బీపీ కి ఇతర సాధారణ వ్యాధులకు ఉచిత ము అన్ని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రములో దొరుకుతాయి అని వివరించారు. గుండె క్యాన్సర్ జబ్బులు ఉన్న వారికి ఖమ్మం ప్రధాన హాస్పిటల్ నందు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేసి ఆపరేషన్ చేస్తన్నట్లు వైద్యులు తెలిపి నారు. ఈ కార్యక్రమం లో డేటా ఎంట్రీ ఆపరేటర్ వి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 195వ జయంతి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల కేద్రంలోని కామ్రేడ్ పాషా, నరహరి స్మారక కేంద్రంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఇబ్రహీంపట్నం మండల కమిటీ కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. సామెల్ పాల్గొని మాట్లాడుతూ. 150 సంవత్సరాల క్రితమే జ్యోతిరావు పూలే కుల వివక్ష కు అంటరాని తనానికి శ్రీ విద్య గురించి వితంతు పునర్ వివాహం గురించి పోరాడి సమాజాన్ని మార్చడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని గొప్ప దార్శనికుడు అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే తాను చదువుకునే రోజులలో ఒక బ్రాహ్మణ స్నేహితుని వివాహ వేడుకలకు హాజరు అవుతాడు ఆ వేడుకలకు హాజరైన టువంటి జ్యోతిబా పూలే కుల వివక్షకు గురి అవుతాడు అప్పుడే ఆయన నిర్ణయించుకుంటాడు ఈ సమాజంలో బ్రాహ్మణుల ఆధిపత్యం ఎక్కువ ఉందని దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతులు అనేక వివక్షలకు గురి అవుతున్నారని దాన్ని నిర్మూలించాలంటే ఈ సమాజంలో కుల నిర్మూలన జరగాలని గట్టిగా నమ్మాడు అదేవిధంగా స్త్రీ లకు విద్య అనేది లేకుండా వంట ఇంటికే పరిమితమైన రోజులలో స్త్రీ విద్య కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదే కాకుండా వితంతువులకు పునర్ వివాహ గురించి నాటి బ్రాహ్మణులను వ్యతిరేకించిన ఏకైక వ్యక్తి జ్యోతి బా పూలే అని అన్నారు. ఇదే కాకుండా ఆయన సమాజ అభివృద్ధి కోసం సమసమాజ స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కానీ కానీ నేటి మన పాలకులు ప్రజలను కులాలతో మతాలతో విభజించి రాజకీయ లబ్ది పొందడం కోసం ఎంతకైనా తెగిస్తున్నారు అని ఆ మహానుభావులు త్యాగాలకు విలువలు లేకుండా చేస్తున్నారని అన్నారు. కాబట్టి చదువుకున్న టువంటి విద్యావంతులు మేధావులు అందరూ ఆలోచించి ఆయన ఆశయ సాధన కోసం ఆయన కోరుకున్న సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్య, కా, స, రైతు సంఘాల జిల్లా నాయకులు చేతల జంగయ్య, ఏ. వెంకటేష్, కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి బాసు, యం. ఆనంద్,ఆశీర్వాదం,వీరేశం,యాదగిరి బుగ్గరాములు, గిరి, నర్సింహా, రమేష్, నర్సింహా,చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానవమనుగడ

**పట్లూరు సర్పంచ్ ఇందిర దేవరదేశి అశోక్**



వికారాబాద్ బ్యూరో 11 ఏప్రిల్ ప్రజాపాలన : ఆధ్యాత్మిక చింతన తో మానవ మనుగడ కొనసాగుతుందని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ అన్నారు. సోమవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడి నుండి బుగ్గ రామేశ్వర్ దేవాలయం వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 5 లక్షల జిపి నిధులతో 1200 మీటర్ల పొడవు గల ఫార్మేషన్ నిర్మాణం చేపట్టనున్నామని పేర్కొన్నారు. చాలా సంవత్సరాల నుండి 100 ల మంది రైతులు గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేర్చుటకు ఆ బుగ్గరామేశ్వరుని అనుగ్రహం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. బుగ్గ రామేశ్వరుని దర్శించుకొనుటకు గ్రామస్తులు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించేందుకు బుగ్గ రామేశ్వరుని ఆశీర్వాదాలు లభించాలని వేడుకున్నారు. భక్తకోటి మేరకు జీపీ నిధుల నుండి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు సర్పంచ్ దేవర దేశి ఇందిర అశోక్ పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వప్న సురేష్, వార్డ్ మెంబర్స్ నీలమ్మ, అంజాత్, పార్టీ అధ్యక్షులు జి. అశోక్, మాజీ అధ్యక్షులు గడ్డపు నర్సిములు, గ్రామ పెద్దలు తుమ్మల కిష్టయ్య, ఏ. శంకరయ్య, రాములు, హన్మంత్, గఫూర్ మియా, భీమయ్య, అంజయ్య, మహేష్, వెంకటయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మున్సిపల్ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ పాటుపడిన దీనిజన బంధావుడు మహిళా విద్యభివృద్ధికి మార్గదర్శిగా సమసమాజ స్థాపనలో భవితరాలకు నిత్యం స్ఫూర్తి ప్రధాతగా నిలిచి సమాజంలో కులపారమైన వివక్షతను అన్యాయాలను రూపుమాపడానికి జీవితాన్ని ధారపోసిన మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి సందర్భంగా సోమవారము రోజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు వైస్ చేర్మన్ ఆకుల యాదగిరి, మరియు కౌన్సిలర్ సుల్తాన్, మరియు మున్సిపాలిటీ కమిషనర్ యూసుఫ్, అశోక్, ఫిరోజ్, మున్సిపాలిటీ సిబ్బంది మహాత్మ జ్యోతిరావు పూలె జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులుఅర్పించారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మధిరఏప్రిల్ 11 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు టిఆర్ఎస్ నాయకులు స్థానిక కె వి ఆర్ హాస్పిటల్ నందు మహాత్మా జ్యోతిరావుపూలేలి గారి 195 వ జయంతిని హాస్పిటల్ అధినేత డా. కోట రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా కోట రాంబాబు మాట్లాడుతూఅంతరాలు లేని సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహానీయుడు పూలే గారు. స్త్రీలు విద్య ద్వారానే ఏమైన సాధిస్తారు అని ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అని చెప్పి స్త్రీ విద్యకు బీజం వేసిన స్త్రీజన ఉద్దారకుడు. బడుగు బలహీన వర్గాలకు, నిమ్న వర్గాల అభివృద్ధి కోసం తన చివరి శ్వాస వరకు జాతి శ్రేయస్సు కోసం కృషి కల్పిన కార్యశీలి అని అన్నారుఈ కార్యక్రమంలో నంద్రు శ్రీను , గుండ్ల రత్న బాబు , సలీమ్ ,హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అంబర్‌పేటలో పూలే జయంతి వేడుకలు



హైదరాబాద్ ప్రజా పాలన: మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా ఈరోజు అంబర్పేట్లోని పూలే గారి విగ్రహం వద్ద ప్రొఫెసర్ కోదండరామ్ మరియు మందకృష్ణ మాదిక మరియు ఇతర నాయకులతో కలిసి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ పాల్గొన్నారు.డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు, కుల నిర్మూలనాకు కృషి చేసిన గొప్ప మహా నాయకుడని పులే గారి గురించి కొనియాడారు.బడుగు బలహీన వర్గాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చెప్పారు.ఈరోజు ప్రభుత్వం మహనీయుల జయంతి వర్ధంతులను జరపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి కేవలం బడుగు బలహీన వర్గాల,మరియుఎస్సీ, ఎస్టీ,మైనారిటీ, బీసీ కులాల వారి ఓట్లు మాత్రమే అవసరం ఉందని విమర్శించారు.ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.రేపు జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరీలా అందరూ పాల్గొనాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## మంచిరెడ్డి కిషన్రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి : టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఢిల్లీ తెలంగాణ భవన్ వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలకల బుగ్గ రాములు, కౌన్సిలర్ చిన్న యాచారం మండల అధ్యక్ష కార్యదర్శులు పచ్చ భాష కర్నాటి రమేష్, రమేష్ కో ఆప్షన్ నెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## 153 థియేటర్లలో ఫ్యాన్స్ కోసం మెగా ట్రీట్ రెడీ




టాలీవుడ్ బిగ్ బాస్ మెగాస్టార్ చిరంజీవి సినిమా కోసం ఆయన అభిమానులు దాదాపు రెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఆయన సినిమా ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వచ్చేస్తుందా? ఎప్పుడెప్పుడు చూసేయ్యాలా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సారి మెగాస్టార్ తో కలిసి మెగా పవర్ స్టార్ కూడా కలిసి ఒకే సినిమాలో సందడి చేయడంతో మెగా అభిమానుల్లో ఆ ఆసక్తి మరింత రెట్టింపైంది. ఇద్దరు అభిమాన హీరోలని ఒకే స్క్రీన్ పై ఎప్పుడెప్పుడు చూడాలా? అని ఎదురుచూస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొలి సారి కలిసి నటించిన చిత్రం 'ఆచార్య'.స్టార్ డైరెక్టర్ కొరటాల శివ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 29న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. అయితే మూవీ రిలీజ్ డేట్ ప్రకటించి చాలా రోజులవుతున్నా ఈ ప్రాజెక్ట్ నుంచి అప్ డేట్ వచ్చి చాలా రోజులే అవుతోంది. ఈ నేపథ్యంలో మెగా స్టార్ అభిమానులకు మెగా ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. రిలీజ్ టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ చిత్రం నుంచి ట్రైలర్ ని రిలీజ్ చేయబోతున్నారు.ఏప్రిల్ 12న మంగళవారం సాయంత్రం 5:49 నిమిషాలకు 'ఆచార్య' ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేయబోతున్నామంటూ ఇప్పటికే ప్రకటించేసింది. ఈ సినిమా కోసం దాదాపు రెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న అభిమానులకు 'ఆచార్య' టీమ్ మెగా ట్రీట్ ని ప్లాన్ చేసింది. ఇది మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 153వ చిత్రం. ఈ నేపథ్యంలో ఈ మూవీ ట్రైలర్ ని కూడా 153 థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నారు. ఇదే విషయాన్ని చిత్ర బృందం సోమవారం ప్రకటించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన థియేటర్లతో పాటు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల్లోని పాపులర్ థియేటర్లలో 'ఆచార్య' ట్రైలర్ ని ప్రదర్శించబోతున్నారు.ఇందుకు సంబంధించిన థియేటర్స్ లిస్ట్ ని కూడా మేకర్స్ సోమవారం సోసల్ మీడియా ట్విట్టర్ ద్వారా విడుదల చేసింది. దీంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. 'ఆచార్య' రిలీజ్ కు ముందే ట్రైలర్ ట్రిట్ తో మెగా అభిమానులు సెలబ్రేషన్స్ మోడ్ లోకి వెళ్లబోతున్నారు. ట్రైలర్ రిలీజ్ తో ఓ రేంజ్ లో బిగ్ స్క్రీన్స్ లో మాస్ యుఫోరియా ప్రారంభం కాబోతోంది. ఇక థియేటర్ల వద్ద మాస్ అభిమానులు పూనకాలతో జాతరకు శ్రీకారం చుట్టడం ఖాయం అంటున్నారు.'ఆచార్య' చిత్రాన్ని సామాజిక అంశం నేపథ్యంలో కొరటాల శివ తెరకెక్కించారు. దేవాదాయ భూముల కుంభ కోణం నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ఇందులో మెగాస్టార్ ఎండో మెంట్ అధికారిగానూ ఓ దశలో నక్సలైట్ గా నూ కనిపించబోతున్నారు. ఆయన పాత్రకు చరణ్ పాత్రకున్న సంబంధం ఈ చిత్రానికి ప్రధాన హైలైట్ గా నిలవనుంది.ఫ్యాన్స్ తో పాటు సగటు సినీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే స్థాయిలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 29న అత్యంత భారీ స్థాయిలో థియేటర్లలో సందడి చేయబోతోంది. చిరు చరణ్ కలిసి ఒకే తెరపై కనువిందు చేయబోతుండటంతో ఈ చిత్రంపై అంచనాలు భారీగానే వున్నాయి. ఆ రేంజ్ కి మించని స్థాయిలో సినిమా వుంటే ఫ్యాన్స్ కి పండగే.

# వైరల్ గా మారుతున్న ఎన్టీఆర్ పాట



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలిసారి కలిసి నటించిన చిత్రం 'ట్రిపుల్ ఆర్' ఎట్టకేలకు మార్చి 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన విషయం తెలిసిందే. దాదాపు మూడున్నరేళ్లుగా ఈ చిత్రం రిలీజ్ కోసం యావత్ దేశ వ్యాప్తంగా వున్న ప్రేక్షకులు అభిమానులు ఎదురుచూశారు. జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా రికార్డులు సృష్టిస్తూ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్రని తిరిగరాస్తోంది. ఇప్పటికే పీకే బాహుబలి రికార్డుల్ని సమం చేసిన సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా 1000 కోట్ల మైలు రాయిని దాటేసి సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది.ఫస్ట్ వీక్ లో 700 కోట్లకు మించి కలెక్ట్ చేసిన 'ట్రిపుల్ ఆర్' సెకండ్ వీక్ లో దాదాపు 260 కోట్ల మేర వసూళ్లని రాబట్టింది. మూడవ వారంలోకి అడుగుపెట్టిన ఈ చిత్రం త్వరలో మరిన్ని రికార్డుల్ని తిరగరాయడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. హిందీ బెల్ట్ లో ఈ మూవీ ఇప్పటి వరకు 231 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. రానున్న రోజుల్లో ఈ ఫిగర్ మారింతగా మారే అవకాశం వుందని అక్కడి ట్రేడ్ అనలిస్ట్ లు అంటున్నారు. ఈ మూవీపై ఈ రేంజ్ క్రేజ్ కి ప్రధాన కారణం.. రామ్ చరణ్ ఎన్టీఆర్ ల పాత్రలని రాజమౌళి మలిచిన తీరు వారిపై చిత్రీకరించిన ఇంట్రడక్షన్ సీన్ లతో పాటు ఇంటర్ వెల్ బ్లాక్ క్లైమాక్స్ ఘట్టాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సగటు ప్రేక్షకులకు రోమాంచిత అనుభూతిని కలిగిస్తుండటంతో అన్ని వర్గాల ప్రేక్షకులతో పాటు మాస్ ఆడియన్స్ ఈ చిత్రానికి ఐదు భాషల్లోనూ బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల పరంగా సంచలనం సృష్టిస్తోంది.ఇక ఈ మూవీకి ఎన్టీఆర్ పై చిత్రీకరించిన పాట కూడా ప్రస్తుతం వైరల్ అవుతూ సినిమాకు మరింత క్రేజ్ ని తెచ్చిపెడుతోంది. ఎన్టీఆర్ ని బంధించి చరణ్ బ్రిటీష్ అధికారికగా దండిస్తున్న నేపథ్యంలో వచ్చే 'కొమురం భీముడో కొమురం భీముడో..' పాట సినిమా రిలీజ్ తరువాత మరింత వైరల్ గా మారడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సుద్దాల అశోక్ తేజ సాహిత్యం అందించిన ఈ పాటని కీరవాణి తనయుడు యువ సంగీత దర్శకుడు కాలభైవర ఆలపించారు.గత కొన్నేళ్ల క్రితం ప్రజా గాయకుడు గద్దర్ 'రంగుల కల' (1983) చిత్రం కోసం పాడిన 'మదనా సుందారి మదనా సుందారి..' అంటూ సాగే పాటని స్ఫూర్తిగా తీసుకుని 'కొమురం భీముడో' సాంగ్ ని ట్రిపుల్ ఆర్ కోసం రాయించినట్టుగా స్పష్టంగా తెలుస్తోంది. పదాలు మారినా ఆ పాట టెంపోని ఫాలో అవుతూ ఈ పాటని రాశారు. ఇదిలా వుంటే ఈ పాటని స్ఫూర్తిగా తీసుకుని ఎన్టీఆర్ పై చిత్రీకరించిన 'కొమురం భీముడో..' సాంగ్ ఇప్పుడు నెట్టింట ఓ రేంజ్ లో వైరల్ అవుతోంది. ఈ పాటని పలు స్టేజ్ లపై స్పూఫ్ లుగా ప్రదర్శిస్తూ ఫ్యాన్స్ మరింత వైరల్ చేస్తున్నారు.తెలుగుతో పాటు ఐదు భాషల్లో విడుదలైన 'ట్రిపుల్ ఆర్'లోని ఈ పాట దేశ వ్యాప్తంగా వున్న అన్ని భాషలకు చెందిన ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. తాజాగా ఒడిశాకు చెందిన కొంత మంది యువకులు ఈ పాటకు స్పూఫ్ ని చేశారు. ఓ అభిమాని ఎన్టీఆర్ లా కట్టేసి మరో అభిమాని రమ్ చరణ్ లా బ్రిటీష్ అధికారిగా మారి కొరడాతో కొడుతూ ఈ పాటని రీక్రియేట్ చేసిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అంతే కాకుండా కొంత మంది ఎన్టీఆర్ పులి ఫైట్ ని కూడా రీక్రియేట్ చేస్తూ ఆ వీడియోలని నెట్టింట పోస్ట్ చేస్తున్నారు. సినిమాపై రోజు రోజుకూ క్రేజ్ తగ్గుతున్నా ఎన్టీఆర్ పై చిత్రీకరించిన 'కొమురం భీముడో' సాంగ్ మాత్రం వైరల్ అవుతుండటం విశేషం.

# టైగర్ కుమ్మేశాడు..!!



బాలీవుడ్ యూత్ స్టార్ టైగర్ ష్రాఫ్ తెలుగు సినిమాలను హిందీలో రీమేక్ చేసి సూపర్ హిట్స్ అందుకున్నారు. పర్ఫెక్ట్ ఫిజిక్ తో రియల్ స్టంట్స్ - అదిరిపోయే డ్యాన్సులతో అదరగొట్టే టైగర్.. ఇప్పుడు "హీరోపంతి 2" సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు.'పరుగు' రీమేక్ గా తెరకెక్కిన 'హీరోపంతి' సినిమాతో టైగర్ ష్రాఫ్ హీరోగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీనికి సీక్వెల్ గా "హీరోపంతి 2" సినిమా రూపొందింది. ఈద్ కానుకగా ఏప్రిల్ 29న ఈ మూవీ విడుదల కానుంది.ఇప్పటికే రిలీజ్ చేయబడిన ట్రైలర్ భారీ పోరాట సన్నివేశాలతో యాక్షన్ ప్రియులను అలరించింది. ఈ క్రమంలో 'మిస్ హైరాన్' అనే వీడియో సాంగ్ ని విడుదల చేశారు. ఏఆర్ రెహామాన్ కంపోజ్ చేసిన ఈ పాటని టైగర్ స్వయంగా ఆలపించడం విశేషం.ఇందులో టైగర్ ష్రాఫ్ ఎప్పటిలాగానే డ్యాన్స్ లతో ఇరగదీశాడు. ట్యూన్ కి తగ్గట్టుగా బాడీని స్ప్రింగ్ లా వంచుతూ.. తనదైన స్టెప్పులతో ఆకట్టుకున్నాడు. డ్యాన్స్ లలో తెలుగు హీరోలకు దగ్గరకు రాగల హీరో టైగర్ అని చెప్పవచ్చు. ఒకానొక సమయంలో హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్ బాలీవుడ్ లో నెంబర్ వన్ డ్యాన్సర్ అనిపించుకున్నారు. ఇప్పుడు టైగర్ ష్రాఫ్ డ్యాన్స్ లలో మేటి అనిపించుకుంటున్నాడు. కాకపోతే మన హీరోలు ఎన్టీఆర్ - అల్లు అర్జున్ - రామ్ చరణ్ రేంజ్ లో మంచి ఈజ్ తో స్టెప్స్ వేయలేకపోయాడనే చెప్పాలి.కాగా 'హీరోపంతి 2' సినిమాకు అహ్మద్ ఖాన్ దర్శకత్వం వహించగా.. స్టార్ ప్రొడ్యూసర్ సాజిద్ నాడియాద్వాలా నిర్మించారు. ఇందులో టైగర్ ష్రాఫ్ సరసన తారా సుతారియా హీరోయిన్ గా నటించింది. విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ కీలక పాత్ర పోషించారు. ఈ నెలాఖరున థియేటర్లోకి రాబోతున్న ఈ మూవీ ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.

# జీఏ2 లో రష్మిక భారీ బడ్జెట్ సినిమా..?



టాలీవుడ్ స్టార్ ప్రొడక్షన్ హౌసెస్ లలో గీతా ఆర్ట్స్ ఒకటి. తెలుగులోనే కాకుండా హిందీ తమిళ చిత్రాలను కూడా నిర్మిస్తూ గత కొన్నేళ్లుగా ఎన్నో బ్లాక్ బస్టర్స్ - సూపర్ హిట్స్ అందుకున్నారు నిర్మాత అల్లు అరవింద్. ఈ క్రమంలో గీతా ఆర్ట్స్ కు అనుబంధ సంస్థగా 'గీతా ఆర్ట్స్ 2 పిక్చర్స్' బ్యానర్ ను స్థాపించారు నిర్మాత బన్నీ వాసు.'100% లవ్' సినిమాతో నిర్మాతగా ఘనవిజయం సాధించిన బన్నీ వాస్.. జీఏ2 పిక్చర్స్ పతాకంపై ఇప్పటి వరకు అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించారు. అక్కినేని నాగచైతన్య - నాని - విజయ్ దేవరకొండ - అఖిల్ అక్కినేని - సాయి ధరమ్ తేజ్ వంటి హీరోలకు హిట్లు అందించారు.అల్లు అరవింద్ సమర్పణలో ఇప్పటి వరకు ఈ బ్యానర్ లో 'భలే భలే మగాడివోయ్' 'గీత గోవిందం' 'టాక్సీవాలా' 'ప్రతిరోజు పండగే' 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' వంటి సూపర్ హిట్ సినిమాలు రూపొందించబడ్డాయి. ఇలా వరుస విజయాలతో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ అనిపించుకున్న వాసు.. మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు.అయితే ఇప్పుడు తన నిర్మాణంలో హై బడ్జెట్ సినిమాలతో పాటుగా చిన్న చిత్రాలు.. మీడియం రేంజ్ సినిమాలను కూడా తీయాలని నిర్మాత ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం %ఈూ%2 పిక్చర్స్ బ్యానర్ లో నాలుగు మీడియం రేంజ్ సినిమాలతో పాటుగా ఓ పెద్ద చిత్రం నిర్మించబడుతున్నాయి. గోపీచంద్ - రాశీఖన్నా జంటగా మారుతి దర్శకత్వంలో 'పక్కా కమర్షియల్' అనే సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. యూవీ క్రియేషన్స్ తో కలిసి బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీని 2022 జులై 1న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.అలానే అల్లు శిరీష్ - అను ఇమ్మాన్యుయేల్ హీరోహీరోయిన్లు గా రాకేష్ శశి దర్శకత్వంలో 'ప్రేమ కాదంట' అనే న్యూ ఏజ్ రొమాంటిక్ లవ్ స్టోరీని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీలైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.ఇక నిఖిల్ సిద్ధార్థ్ - అనుపమ పరమేశ్వరన్ జంటగా '18 పేజెస్' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ రైటింగ్స్ నిర్మాణ భాగస్వామిగా ఉంది. దీనికి దర్శకుడు సుకుమార్ ఈ చిత్రానికి కథ - స్క్రీన్ ప్లే అందిస్తుండటం విశేషం. ఈ మూవీని సమ్మర్ లోనే రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి.కిరణ్ అబ్బవరం హీరోగా 'వినరో భాగ్యము విష్ణు కథ' అనే సినిమా నిర్మాణం జరుపుకుంటోంది. లేటెస్టుగా విడుదలైన ఈ మూవీ ఫస్ట్ లుక్ కు మంచి స్పందన లభించింది. ఇకపోతే స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో బన్నీ వాస్ ఓ భారీ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం రష్మిక భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్ట్స్ తో బిజీగా వుంది. ఆమె లైనప్ లో హిందీ తెలుగు తమిళ చిత్రాలతో పాటుగా పాన్ ఇండియా మూవీస్ కూడా ఉన్నాయి. ఈ క్రమంలో గీతా ఆర్ట్స్2 లో ఓ మూవీ చేయడానికి అంగీకరించినట్లు సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.ఇలా గీతా ఆర్ట్స్2 బ్యానర్ లో ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ నిర్మాణం జరుపుకుంటున్నాయి. మరి వీటిలో ఏవేవి నిర్మాత బన్నీ వాసు కు విజయాలను అందిస్తాయో చూడాలి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989